THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
లరు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
(గ్రంథకర్త)
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 238 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారం 1-12-1951 వెల 1 అణా. హోల్సే 0-1-2.

ఇప్పటికి ఎన్నికైన 46 మందిలో 34 మంది కాంగ్రెస్ అభ్యర్థులు

పయాంలో తిరుగుబాటు

సాంగ్రాం ప్రధానిగ కొత్తప్రభుత్వ స్థాపన

సింగపూర్, నవంబరు 29: ప్రధానమంత్రి ఫీల్డ్ మార్షల్ పిబిల్ సాంగ్రామ్‌ను పదభ్రష్టంచేసి తాయిలెండ్ సైన్యం పరిపాలనాధికారాన్ని హస్తగతం చేసుకున్నది. కొత్త మంత్రివర్గం ఏర్పాటయ్యేవరకూ పరిపాలను కొనసాగించేందుకు సర్వసేనాని పస్‌చున్ అహవాన్ అధ్యక్షుడుగా తొమ్మండుగురు సభ్యులుగల ఒక సలహాసంఘం ఏర్పాటు చేయబడింది. ఈ విషయాన్ని బాంగ్‌కాక్ రేడియో నేడు ప్రకటించింది.

గతి జూన్‌లో సాంగ్రామును పదభ్రష్టుని చేయడానికి ఒక నాకాదళం చేసిన ప్రయత్నం విఫలమైంది. ఈ విఫల ప్రయత్నానంతరం నాకాధిపతి, 10 మంది ఉన్నతి నాకాధికారులు బందిలోలది నావికులు అరెస్టయినారు. ఈ తిరుగుబాటుజరిగినతరువాత మార్షల్ సాంగ్రామ్ ప్రతిష్ఠ దెబ్బతిన్నది. తిరుగుబాటును అణచివేసిన సైనికాధికారుల, పోలీసుల పరాయణంలేదని ఆయన వాలాకొలం అధికారంలో వుండజాలదని వార్తలు సూచించాయి. పయామ్‌లో ఆత్యంతబలశాలి అయిన ఈయనం చాలా కాలంనుండి రాజకీయాల్లో పాల్గొంటున్నాడు. ఈతని రాజకీయజీవితము చాలాబడిదుడుకులతో కూడివున్నది. 1932 సం॥ములో ఒక విప్లవం తీసుకొనివచ్చి నిరంకుశమయిన రాజరికాన్ని పడగొట్టాడు. రెండు పంతొమ్మిదిగాల అనంతరం రక్షణశాఖమంత్రిగా పయామువందలి కిక్కిసంపన్నులలో రెండవవాడుగా వున్నాడు. అతివిని హత్యచేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. కాని అన్నీ విఫలమైనవి. 1938 సం॥ములో అతిడు ప్రధాని పదవిని స్వీకరించి నియంతి అయినాడు. 1942 సం॥ములో పయామును యుద్ధంలోదించి, జపానుతో చేరి మిత్రమండలివారిపై యుద్ధంచేశాడు. రెండుసంవత్సరాల అనంతరం అతిని మంత్రివర్గంరాజీనామా యిచ్చింది. మార్షల్ సాంగ్రాముకు అరెస్టుచేశారు. విచారణసంఘం అతివిని విడుదలచేసింది. అంతిట అతిడు అజ్ఞాతివాసం లోకి వెళ్ళాడు. 1947 సం॥ములో మార్షల్ సాంగ్రామ్ సైనికోనుదరులు తిరుగుబాటుచేసి స్వయంగా మంత్రివర్గం యేర్పరిచారు. ఈ తిరుగుబాటుతో సంబంధంలేదని మార్షల్ సాంగ్రాం

(2 వ పేజీ చూడుడు)

అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ సర్వసేనాని

మార్చిలో రాజీనామా ఇవ్వనికి ఐసెన్‌హోవర్ సంకల్పం

అమెరికా అధ్యక్షపదవికి పోటీచేసే సూచన

అట్లాంటిక్ రక్షణవ్యవస్థ సర్వసేనాని పదవికి రాజీనామాయిచ్చి వచ్చే సంవత్సరం అమెరికా అధ్యక్షస్థానానికి జరిగే ఎన్నికలలో పోటీచేసేందుకు జనరల్ ఐసెన్‌హోవర్ నామినేషన్ పత్రాలు పుచ్చుకొన్నట్లు అమెరికను పత్రికలు రాశాయి. ఈ తెగ అట్లాంటిక్ రక్షణ సంఘ సమావేశానికి హాజరైన ఇతర దేశాల ప్రతినిధులు జనరల్ ఐసెన్‌హోవర్ మార్చి 1వ తేదీ సర్వసేనాని పదవికి రాజీనామా నిస్తాడని ప్రాగోష్ఠి సంభాషణల్లో వెల్లడించినట్లు క్రిస్టియన్ సైన్స్ మానిటర్ పత్రిక రాశారు. ఈ విలేఖరి తెలుపుతున్నాడు.

ఫ్రాంక్‌ఫోర్టర్ ఫారిన్ కార్యాలయంలో విచారించగా ఆయన విడ్డూరం వ్యవహారాల్లో ట్రూమన్‌తో విభేదిస్తారనీ, దేశీయ విషయాల్లో ఐసెన్‌హోవర్ టాఫ్‌తో ఏకీభవిస్తారనీ తెలుస్తున్నది. కొరియా యుద్ధం గనక శీఘ్రంగా సంతృప్తికరంగా ముగిస్తే ఐసెన్‌హోవర్ స్థానానికి కొరియాలో సమితి సర్వసేనానిగా వుంటున్న జనరల్ మాథ్యూ బి ఆట్లాంటిక్ రక్షణ వ్యవస్థ సర్వసేనానిగా నియమింపబడవచ్చును. అలా కాని పక్షంలో జనరల్ గ్రుయిథర్ నియమింపబడవచ్చు. కాని పశ్చిమరాజ్యాలు ఓమర్ బ్రాడ్లేనియామకానికి తేలిగ్గా సమ్మతింపవచ్చునని అయితే ఆయన వాషింగ్టన్‌కు పదలి రావడం సాధ్యంగాదని తెలుస్తున్నది.

మార్చి 1వ ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ సర్వసేనాని పదవికి రాజీనామా ఇచ్చేలోపున కొరియా లో యుద్ధ విరమణ ఒప్పందం కుదరకపోతే భారీ ఎత్తున మధ్య ప్రాచ్యంలోనో యూరపులోగాని సైనిక వర్యలను గారంభిస్తే, జనరల్ ఐసెన్‌హోవర్ మార్గాతిరం లేక అమెరికా అధ్యక్షతకు పోటీచేద్దామనే ప్రస్తుత నిర్ణయాన్ని మార్చుకోవచ్చు.

మదరాసు, నవంబరు 30: నవంబరు 24 తేదీతో అంతమైన వారంలో కొబ్బరి, పసుపు, నూనెగింజలు పెరిగి పండువ వరంలోని కార్మికవర్గ జీవన వ్యయం ఒక పాయింటు పెరిగి 388 అయింది.

రాష్ట్రంలో నామినేషన్ల పరిశీలన కార్యక్రమం

అనేకచోట్ల స్వతంత్ర అభ్యర్థుల ఉపసంహరణ

మద్రాసు, నవంబరు 30: రాష్ట్రంలో వివిధనియోజక వర్గాల్లో నామినేషన్ల పరిశీలన నేటితో పరిసమాప్తమౌతుంది. రేపు ఉపసంహరణలకు ఆఖరుతేదీ. ఇప్పటికే అనేకచోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు తెలుస్తున్నది.

దేశం మొత్తంమీద ఇప్పటికి 46 నియోజక వర్గాల్లో అభ్యర్థుల ఎన్నికపూర్తి అయింది. ఈ 46 స్థానాల్లోనూ కాంగ్రెసుకు 34 స్థానాలు లభించినవి. 9 మందిస్వతంత్రులు. కె. యం. పి సోషలిస్టు, కృషికార్ లోక్ పార్టీలకు ఒక్కొక్కస్థానం లభించింది.

రాష్ట్రశాసనసభల ఫలితాలు రాష్ట్రాలవారీగా ఇలావున్నది. బీహారు 1(కాం)బొంబాయి 2(కాం)హిమాచల్ ప్రదేశ్ 10 (కాం6, స్వ3 కె.యం.పి.1) హైదరాబాద్ 4 (కాం) మధ్యప్రదేశ్ 7 (కాం 3, స్వ 4) మద్రాసు 8 (కాం 1, కృషికర్ 1, స్వ 1) మైసూరు 1(కాం) రాజస్థాన్ 2(కాం) ఒరిస్సా 5 (కాం) పంజాబ్ 1(కాం)తిరువాన్కూర్ కొచిన్ 8 (కాం2, పో 1) పశ్చిమ బెంగాల్ 1 (కాం).

ఇదిగాక పార్లమెంట్‌కు 6 స్థానాలు ప్రకటితమైనవి. అందులో 5 కాంగ్రెసుకు లభించినవి. ఒక స్వతంత్రఅభ్యర్థి (బిలాస్ ఫూర్, రాజ్యం) ఎన్నికైనారు.

విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీచేసిన అభ్యర్థి విజయనగరం మహారాజా అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెసు అభ్యర్థి తివారి వెంకటస్‌ను ఉపసంహరించుకున్నారు. మద్రాసురాష్ట్రంలో ఇప్పటికి రాష్ట్రశాసనసభకు ముగ్గురు పోటీలేకుండా

(2-వ పేజీ చూడుడు)

సిరియాలో ప్రభుత్వాధికారం సైన్యాధికారుల కైవసం

నూతనమంత్రివర్గసభ్యుల అరెస్టు

బెయిరూట్, నవంబరు 29: సిరియా సైన్యం ఈరోజున ప్రభుత్వాధికారం వశపరచుకుని, మంత్రులందరిని అరెస్టుచేసి, డమాస్కస్‌లోని ప్రధాన కేంద్రాలన్నిటిని ఆక్రమించుకున్నవి.

సైన్యాధికారుల ఉత్తర్వులపై ఇరతి దేశాలతో సహవాసి పంబంధాలన్నీ వచ్చిన్నం చేయబడినవి. నిన్న కొత్త మంత్రివర్గం నిర్మించిన పాప్యులర్ పార్టీ నాయకులు అన్నిటిని సైన్యం వశపరచుకున్నది.

సిరియా సైన్యాధిపతి కర్నల్ అదీబ్ ఎల్ షిషాక్లీ అధ్యక్షుని భవనానికి వెళ్లి, అధ్యక్షుడు హుసేన్ ఎల్ అటాసీ సంతకాలు చేసిన ఉత్తర్వులన్నిటిని చించిపారవేశారు. పోలీసులపైనా, సైనికులపైనా దేశాంతరాభ్యాసంత్రికి అధికారం ఇవ్వడానికి రక్షణశాఖామంత్రి పదవిలో ఒక సివిలియన్‌ను నియమించడానికి అంగీకరిస్తూ తత్సంబంధమైన ఉత్తర్వులపై అధ్యక్షుడు సంతకం చేశారు. నూతన మంత్రివర్గం నిర్మించడానికి సరకుగా అట్టి అధికారం తమకు ఇవ్వాలని పాప్యులర్ పార్టీ నాయకుడు మాజుద్ దౌలబీ కోరారు. ప్రభుత్వంలో ఇటీవల ఏర్పడిన ప్రతిష్ఠంభనకు ఇదే ప్రధాన కారణం.

ప్రభుత్వాన్ని వశపరచుకున్న తరువాత కర్నల్ షిషాక్లీ ఇలా ప్రకటించాడు:-"పాప్యులర్ పార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించదు. సైన్యంతో పోరాటానికి ప్రజలను రెచ్చగొట్టడానికి ఈ పార్టీ ప్రయత్నించినది.

తమ చరతులను అధ్యక్షుడు అంగీకరించిన తరువాత పాప్యులిస్టు నాయకుడు దౌలాబీ నిన్న నూతనమంత్రివర్గం నిర్మించారు. ఆ మంత్రివర్గంలో రక్షణ

2 వ పేజీ చూడుడు

హైదరాబాదు ఆర్థికపరిస్థితి

సౌష్టవంగా వుందని ప్రభుత్వాధికారి వివరణ

హైదరాబాదు, నవంబరు 29: హైదరాబాదు ఆర్థికపరిస్థితి యథాప్రకారం తక్కువగానే ఉన్నదనీ, 1950 ఏప్రిల్ 1-వ తేదీనాడు సంస్థాన ప్రభుత్వంనుంచి కష్టమ్సు మొదలైన కొన్ని యూనియన్ అధికారాలను కేంద్రప్రభుత్వంవారు తీసుకొన్న తర్వాతి కూడ అది సుమారు 45 కోట్ల రూ. లరిజర్వ్ మొత్తం పెట్టుకొని ఉన్నదనీ ప్రభుత్వప్రతినిధి ఒకరు ఇవాళ ఇక్కడ చెప్పారు.

1950 జనవరి 26 తేదీనుంచి సంస్థానంలో భారతి కరెన్సీ అమలుకు వచ్చినా హైదరాబాదు కరెన్సీ యింకా రద్దుకాలేదనీ, 1953 మార్చి 31 దాకా అది యథాప్రకారం చలామణిలో ఉండగలదనీ, ఆనాటితో దానికిస్వస్తి చెప్పబడుతుందనీ కూడ ఆయన చెప్పారు.

రష్యా-యుగోస్లావ్ వివాదం

బెల్‌గ్రాడ్, నవంబర్ 29: "యుగోస్లావియాకూ, రష్యా, దాని ఉపగ్రహ రాజ్యాలకూ మధ్యఉన్న వైరుధ్యం ఇప్పుడు అత్యున్నతి స్థాయికి వచ్చింది. పోల్కండ్, డాన్యూబ్ ప్రాంత ప్రజలందరికి నిష్పక్షపాతమైన ఈ వైరుధ్యానికి బాధ్యత రష్యాదే." అని యుగోస్లావ్ ఉపప్రధానీ, హోంమంత్రీ అయిన అలెగ్జాండర్ రాంకోవిచ్ నిన్న రాత్రి ప్రకటించారు.

బొంబాయిలోనూనెపరిశుద్ధి కర్మాగారస్థాపనకుఏర్పాట్లు

అమెరికా కంపెనీతో భారతప్రభుత్వ ఒప్పందం; బ్రిటిష్‌కంపెనీతో రాయబారాలు

న్యూఢిల్లీ, నవంబర్ 30. బొంబాయి దగ్గర ఏడాదికి 10 లక్షల క్రూడాయిల్‌ను శుద్ధపరిచే కర్మాగారాన్ని స్థాపించే విషయమై జరిగిన సంప్రదింపులు జయప్రదంగా ముగిసినవి. స్టాండర్డు వాక్యూం ఆయిల్ కంపెనీ ప్రతిపాదించిన షరతులను భారతప్రభుత్వం ఆమోదించింది

ఈ అమెరికన్ కంపెనీ బొంబాయి సమీపంలోఉన్న ట్రాంబే ద్వీపంలో ఈ కర్మాగారాన్ని స్థాపిస్తుంది. దేశంలో ఏర్పడబోయే నూనె కర్మాగారాల్లో ఇది మొదటిది. కొటిన్నరపెట్టుబడుతో బొంబాయి రాష్ట్రంలోనే మరొక కర్మాగారాన్ని స్థాపించేవిషయమై బర్మా ఆయిల్ కంపెనీ ((బిటిక్)తో ఇప్పుడు సంప్రదింపులు జరుగుతున్నవి.

ట్రాంబేద్వీపంలో శాండర్డువాక్యూం కంపెనీ స్థాపించే కర్మాగారం ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని కర్మాగారాల కన్నా అత్యంతి ఆధునికంగా ఉంటుందనీ, పాత కర్మాగారాల మాదిరిగా మోతి, మురికివాయువులు,నూనె పొరిపోవటం మొదలైన ఇబ్బందులేవీ ఉండవనీ తెలుస్తున్నది.

ఒప్పందం షరతులు

శాండర్డువాక్యూం కంపెనీతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్నట్లు ఒప్పందంలో ఈ కింది షరతులు ఉన్నట్లు తెలుస్తున్నది.

(1) కర్మాగారం స్థాపించిన 25 ఏళ్లవరకూ భారతి ప్రభుత్వం దానిని జాతీయం చేయనన్న హామీ ఇచ్చింది.

(2) కర్మాగారం పనిమొదలు పెట్టిన తరువాతి 10 సం॥ల వరకూ విదేశీ పోటీ నుంచి రక్షణ ఇస్తుంది. ఆ తరవాత కూడా రక్షణ అవసరమయితే టారిఫ్‌బోర్డు సిఫార్సునని అనుసరిస్తుంది.

(3) కర్మాగారానికీ, సిబ్బందికీ ఇళ్లకూ కావలసిన స్థలాన్ని సంపాదించటంలోనూ, మడ్డినూనెను తీసుకునివచ్చే టాంకర్ల రాకపోకలకూ, పడవలరేవు దగ్గర నుంచి కర్మాగారానికి మడ్డినూనె అందజేయటంలోనూ భారత ప్రభుత్వం కంపెనీకి సహాయపడుతుంది.

(4) ఇండియాలోనే మడ్డినూనె ఉత్పత్తి ప్రారంభమై దానికి విదేశీ పోటీ నుంచి రక్షణ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడేవరకూ, కర్మాగారం దిగుమతులపైన భారత ప్రభుత్వం సుంకాలను విధించదు. అటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు, కంపెనీకి ఆర్థికంగా దెబ్బతగలకుండా తగిన దక్ష తీసుకుంటుంది.

(5) కంపెనీ ఈ కర్మాగారం కోసం నూనె మూడున్నరకోట్ల డాలర్లను పెట్టుబడి పెడుతుంది. జాతీ చేయబడిన తూలధనంలో కాలుగోవంతును ఇండియన్ స్టాక్ మార్కెట్ల ద్వారానే సేకరిస్తుంది.

(6) కంపెనీ లాభాలపేలు రూపాయి మారకం మీదనే జరుగుతవి. కంపెనీ ఇండియాలోనే రిజిస్టరు చేయబడుతుంది. తమ ధనాన్ని కంపెనీ తానే సంపాదించుకుంటుంది. కావలసిన ద్రవ్యమారక సౌకర్యాలను భారత ప్రభుత్వం సమకూరుస్తుంది.

(7) కర్మాగారంలో చాలామంది భారతీయులకు టెక్నికల్ శిక్షణ ఇవ్వబడుతుంది. భారతీయనిపుణులు లభించినప్పుడు కంపెనీ వారిని పనిలోకి తీసుకుంటుంది. కార్మికుల్లో చాలా మందికి ఫాక్టరీ పక్కనే కంపెనీ ఇళ్లు కట్టించి ఇస్తుంది.

(8) కర్మాగారానికి కావలసిన ఉక్కు రేకులు, గొట్టాలు మొదలైనవాటిని కంపెనీయే స్వయంగా తెప్పించుకుంటుంది. యంత్రాన్ని క్రూడ్ ఆయిల్ దిగుమతులకు భారతీయ ప్రభుత్వం తోడ్పడుతుంది. యథా

(2-వ పేజీ చూడుడు) కాని

"పాకిస్థాన్‌లో ఇంకా రాజకీయ హత్యాప్రయత్నాలు జరగవచ్చు"

విచారణలో ఉద్యోగి హెచ్చరిక

లాహోరు, నవంబరు 30: పాక్ ప్రధాని లియాకత్ అలీఖాన్ హత్య చాలా పెద్ద కుట్రమీదనే జరిగినదనీ, అది కేవలం దబాటుగా జరిగిన సంఘటన కాదనీ తాను అభిప్రాయ పడుతున్నట్లు రావల్పిండి డిప్యూటీ కమిషనర్ హార్డీ మొన్న హత్య విచారణ సంఘానికి తెలియజేశారు. వెంటనే విచారణ సంఘంవారు ప్రభుత్వానికి తెలియజేస్తూ అటువంటి సంఘటనలు ఇంకా జరిగే అవకాశం ఉన్నది కనుక తగిన జాగ్రత్త తీసుకోవాలనీ హెచ్చరిక చేశారు.

నేటి విచారణలో లియాకత్ అలీ కార్యదర్శి నవాబ్ సిద్దిక్ అలీఖాన్ సాక్ష్యమిస్తూ పాక్ ప్రధానికి వెదిరింపు ఉత్తరాలువస్తూ ఉండేవనీ వీటి నాయన లక్ష్యపెట్టలేదనీ అన్నారు.

కొరియా యుద్ధవిరమణ

సమితిబలాలకు ఉత్తర్వు చేయలేదని ట్రూమన్ ప్రకటన

కీవెస్టు (ఫారిడా), నవంబరు 30: "కొరియాలో యుద్ధ విరమణ సంధి జరిగేటట్లు చేయడానికి సమితి సైన్యాధికారులు కృషిచేయగల"రని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నిన్న ఇక్కడ పునరుద్ఘాటించారు.

ఇప్పటి యుద్ధవిరమణ రాయబారాలు భగ్నమయ్యే పక్షంలో కమ్యూనిస్టులు ఆకస్మికంగా దాడిచేయకుండా నిరోధించడానికి తగిన కట్టుదిట్టం జరుగుతుం"దని కూడా ఆయన చెప్పారు.

కొరియాలో యుద్ధం నిలుపు చేయమని సమితిబలాలకు ఉత్తర్వు చేసినట్లు వచ్చిన వార్తలను ట్రూమన్ ఖండించారు. ఆయనఇంకా ఇలా చెప్పారు: సమితిబలాలు నిరంతి రాయంగా ఒత్తిడి చేస్తూ ఉన్నట్లయితే కమ్యూనిస్టులు అంగీకరించడం సాధ్యం. యుద్ధవిరమణ సంధిపై సంతకాలు జరిగేవర్యంతం అక్కడ యుద్ధం నిలుపు చేయబడదు. సమితి లక్ష్యాలు సాధించేవరకు కొరియాలో పోరాడడం మన విధి.

"ద. ఆఫ్రికాలో రక్తపాతం అవుతుంది"

డా॥ మలాను బెదరింపు

జోహెనెస్బర్గు, నవంబరు 30: దక్షిణాఫ్రికాలో నైరుతి ఆఫ్రికాను చేర్చి-దక్షిణాఫ్రికా ప్రభుత్వం క్రింద దానిని ఉంచక పోయినట్లయితే మరొక రాజ్యాంగ క్రింద గాని, సమితి అధికారాది క్రిందగాని ఉంచినట్లయితే, నైరుతి ఆఫ్రికాలోను దక్షిణాఫ్రికా యూనియనులోను రక్తపాతం అవుతుంది. అని నేడు ద. ఆఫ్రికా ప్రధాని డా॥ మలానుగారు అన్నారు.

నిరాయుధీకరణ పథకాల పరిశీలనకు ఉపసంఘ నియామకం

సమితి రాజకీయ సంఘంలో మూడు రాజ్యాల ప్రతిపాదనకు ఇండియా తోడ్పాటు

పారిస్, నవంబరు 29: ప్రాక్పశ్చిమాల నిరాయుధీకరణ పథకాలను పరిశీలించే నిమిత్తం నాలుగు అగ్రరాజ్యాలతో ఒకసంఘం నియమించాలనే ప్రతిపాదనను ఇండియా ఈరోజు బలపరిచింది.

ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘంలో ప్రసంగిస్తూ, భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బి. ఎన్. రావు ఇలా చెప్పారు:- "ప్రాక్పశ్చిమాలు సంయుక్తంగా అట్టి పరిశీలన చేయాలనే ఇండియా ప్రతిపాదించిన తీర్మానం మద్దతు కోరుతున్నది. నాలుగు అగ్రరాజ్యాలు తమలో తాము చర్చించుకోవాలనే ఇండియా మొదటినుంచి అర్థిస్తున్నది."

పునర్నిర్మాణాభివృద్ధికి గాను నిధి ఏర్పరచాలంటూ ఇండియా చేసిన ప్రతిపాదనను ఎవరూ ప్రతిఘటించలేదు. అయితే అట్టి నిధి ఏర్పరచడానికి ఇది తగిన సమయమా అని సూక్ష్మం తీసుకుని ప్రశ్నించింది. యుద్ధకారులు, సాయుధబలాల నిర్మాణాలు అవుతున్న వ్యయాన్ని తగ్గించడానికి ప్రతిదేశము ఎట్టిచర్యలు జరుపుతున్నదీ తెలుసుకోవడం అత్యావశ్యకం. అంతేగాక పునర్నిర్మాణానికి అభివృద్ధికి అన్ని దేశాలు కృషి చేయు కోరుతున్నదీ లేదీ తెలుసుకోవడం కూడా ప్రధానం."

ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణ సంఘాన్ని కొలకొల్పే పక్షంలో ఇండియా తీర్మానానికి అనుగుణంగా ప్రపంచ దేశాలు సమర్పించే నివేదికలు ఆ సంఘానికి ఉపకరించ గలవు. నిరాయుధీకరణ సంఘాన్ని నియమించక పోయినప్పటికీ అట్టి నివేదికలు సమితి జనరల్ అసెంబ్లీకి, భద్రతా మండలికి ఉపకరించగలవు. ఒకవంక ప్రపంచ దేశాలు ఒండొరులపై ప్రయోగించ డానికి గాను యుద్ధ పరికరాలు నిర్మించడంలో నిమగ్నమైఉన్నవి. మరొకవంక దారిద్ర్యం వ్యాధి అన్ని దేశాలపై దాడి చేస్తున్నవి. ఈ సత్యాన్ని గుర్తించినట్లయితే ప్రపంచ దేశాలు నిరాయుధీకరణ సుకరం కాగలదు."

బ్రాజిల్ ప్రతినిధి మేరియా బ్రండావో ఇలా ఉద్బోధించాడు:- "నిరాయుధీకరణపై ప్రాక్పశ్చిమాలకు అంగీకారం కుదిరేటట్లు చేయడానికి మనయావచ్ఛక్తిని వినియోగించి కృషి చేయవలసి ఉన్నది. ప్రాక్పశ్చిమాలు ప్రతిపాదించిన రెండు పథకాలకు లక్ష్యం ఒక్కటే. అయితే దృక్పథాల

2-వ పేజీ చూడుడు



గంటల పంచాంగం

ఖర సం॥ మార్గశిర్ష శు॥ తృతీయ 1951 సం॥ డిసెంబరు 1 శనివారం
శు॥ తృతీయ రా 8-12 మా ఉ 7-18 పూషా తె 4 39 వర్జ్యం ఉ 7-13 కు ప 8 47 ల 5-18 కు
శు॥ చవితి డిసెంబరు 2 ఆదివారం
ఆ॥ చవితి పా 8 ఉ షా రా 2 24 వర్జ్యం ప 11-54 ల 1-21 కు

ఆంధ్రపత్రిక
ఒకరోజుతప్ప మొదటినుండిన పరదేశ యుద్ధమును తన మనంబున కగి ఆ వారంబును పదిపేయుటకై పరాయణము పరమపరర్మపరమము కెంద్ (మహాభారతము)
ఖర సం॥ మార్గశిర్ష శు॥ తృతీయ శనివారం

సిరియా

మొన్న డెమాస్కస్‌లో సైనిక శాఖాధిపతి ఆదిబ్ ఎల్ షిష్కాలీ నాయకత్వాన జరిగిన తిరుగుబాటు గత రెండు మూడేళ్ల సిరియా చరిత్ర తెలిసినవారెవరికీ ఏమాత్రం ఆశ్చర్యం కలిగించదు అధికారంలోవున్న ప్రభుత్వాలను అవకాశం దొరికితే నవ్వడిల్లా, సైనిక విప్లవాల ద్వారా పదభ్రష్టం చేయడం సిరియాలో 1949 ఏప్రిల్‌లో అధ్యక్షుడు ఖురెట్లకీ, అతడి ప్రధాని ఖలీద్ అజిమ్‌కు, అదే సంవత్సరం ఆగస్టులో కర్నల్ జైమ్ మంత్రివర్గానికీ, తిరిగి డిసెంబరులో హిన్నాపీ మంత్రివర్గానికీ, పావులక్ పక్ష నాయకుడు మారుఫ్ దవాలిబీ అధ్యక్షాన ఇప్పుడు ఏర్పడిన నూత్న మంత్రివర్గానికి పట్టిన దుర్గతే పట్టింది

మధ్యప్రాచ్య రక్షణ పథకం విషయంలో ఏర్పడిన తీవ్ర విభేదాల ఫలితంగా హస్సాన్ హకీం మిశ్రమ మంత్రివర్గం మూడువారాల క్రితం రాజీనామా ఇవ్వడం, అప్పటినుంచి మొన్నటి వరకూ మంత్రివర్గ ప్రతిష్టంభన ఏర్పడడం సంభవించింది పావులక్ పక్ష నాయకుడు దవాలిబీ తనపక్షంవారికి అధికప్రాతినిధ్యం ఇచ్చి, నూత్న మంత్రివర్గాన్ని నిర్మించి ఇరవై నాల్గు గంటలైనా పూర్తిగాక పూర్వమే, ఈ సైనిక విప్లవం కొనసాగడం, మంత్రులు కారాగారబద్ధులు కావడం జరిగింది నూత్న మంత్రివర్గాన్ని సమర్థించిన పావులక్ పక్షం పశ్చిమ, రాజ్యాలపట్ల, అవి ప్రతిపాదించిన రక్షణ పథకంపట్లా మొదటినుంచీ తీవ్ర ప్రాతికూల్యాన్ని ప్రదర్శిస్తూ ప్రతిఘటిస్తూనే వచ్చింది జోర్డాన్, ఇరాక్, అరబ్ పాలస్తీనాలను చేర్చి 'విశాల సిరియా' స్థాపించాలన్నది కూడా ఈపార్టీ లక్ష్యాలలో ఒకటి

నూత్న మంత్రివర్గం లోక రక్షణశాఖపైసాధారణబాధ్యతను అధ్వర్యం వహించడం తగదనీ, అది సిరియా మంత్రివర్గ నిర్మాణంలో ఆచారం కాదనీ తాము సాగించిన విప్లవానికి అజీ ప్రధాన కారణమనీ సైనిక నాయకుడు ప్రకటించినప్పటికీ, అది అంతగా విశ్వసించదగిన విషయంకాదు మధ్యప్రాచ్య రక్షణ విషయంలో పశ్చిమ రాజ్యాలపట్ల పావులక్ పక్షం చూపుతున్న తీవ్రప్రాతికూల్యం, బ్రిటన్ ఈజిప్టు వివాదంలో ఈజిప్టును సమర్థిస్తూ చేస్తున్న బాహాటన ప్రకటనలు ఈసైనిక విప్లవానికి కారణాలై వుండాలి

కొత్త మంత్రివర్గం దేశ క్షేమానికి భంగకరంగా ప్రవర్తించి, స్వతంత్ర ప్రతిపత్తికి ముప్పు తెస్తున్నదని సైనికవిప్లవ నాయకుడుచేసిన ప్రకటనకూడా పై అభిప్రాయాన్నే బలపరుస్తున్నది పైగా, త్వరలో సిరియాలో ఎన్నికలు సైతం జరగబోతున్నవి కాబట్టి, ఈ సమయంలో పశ్చిమ రాజ్యాల పట్ల ప్రతికూలభావంతో వ్యవహరించే మంత్రివర్గం అధికారంలో వుండడం తమ భవిష్యత్తుకు ప్రతిబంధకమనికూడా ఇచ్చవలే మంత్రివర్గంనుంచి విరమించిన మిగతాపార్టీ నాయకులు భావించి సైనిక విప్లవాన్ని ప్రోత్సహించి వుండవచ్చు

ఏది ఏమైనప్పటికీ, సిరియాలో జరిగిన సైనికకుట్ర మధ్యప్రాచ్య రక్షణపథకంవల్ల అరబ్ రాజ్యాల తీవ్ర అభిప్రాయ భేదాలను మరింత బలపరుస్తున్నదే గాని దాచడంలేదు పారిస్‌లో ఏడుగురు అరబ్ రాజ్య ప్రతినిధులు అనేకసార్లు దీర్ఘ సంభాషణలు జరిపి పశ్చిమ రాజ్యాల రక్షణ పథకంపట్ల ఇదమిద్ధమని ఒక నిర్ణయానికి రాలేకపోయినారు ఒకవైపు ఈజిప్టుకు జీవన్మరణ సమస్యగా ఈ వివాదం పరిణమించినప్పటికి, సమగ్రమైననిర్ణయానికి రావలసినంత అగత్యమేమి కనబడడంలేదని ఈ ఏడుగురు ప్రతినిధులూ తమ సంభాషణలనే వివరించారంటే, ఏడుగురు అరబ్ రాజ్యాలలో ఏమాత్రం ఏకీభావం లేదని స్పష్టపడుతున్నది

ఈ పరిస్థితులలో మధ్యప్రాచ్య రక్షణ విషయంలో తొందరపడి తమ పథకాన్ని ఆదరణలో పెట్టవలసిన అగత్యమేమి లేదని బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, టర్కీలు ఇటీవల ప్రకటించడం హర్షించదగిన విషయం ఐతే, మధ్యప్రాచ్య రాజ్యాలను నిరంతరం పరస్పర విభేదాలకు, అశాంతికి గురిచేయడం కమ్యూనిస్టు ముప్పును ప్రతిఘటించడానికి ఏ విధంగానూ సహాయపడదని కూడా గ్రహించాలి అందుచేత ప్రస్తుతం ప్రతిపాదించిన రక్షణపథకం స్థానే ఈజిప్టు జాతీయాశయాలను పరిగణించి, తదనుగుణమైన సూచనల ద్వారా సూయజ్, సూడాన్ సమస్యలను పరిష్కరించుకో వలసిన బాధ్యత బ్రిటనుమీద వున్నది సద్భావ సామరస్యాలతో కూడిన కొత్త ప్రతిపాదనలను చేసే వరకూ మధ్యప్రాచ్యంలో అశాంతి తప్పదు

ఈజిప్టురాజు ఫరూక్

సూడాన్ రాజుగా స్పెయిన్ పరిగణన

కైరో, నవంబర్ 30 ఫరూక్ రాజును ఈజిప్టు, సూడాన్‌కాల రాజుగా స్పెయిన్ గుర్తించినది ఫరూక్ సూడాన్ రాజుగా గుర్తించినట్లు తెలియపరుస్తూ స్పానిష్ ప్రభుత్వం పంపిన లేఖను ఇక్కడి స్పెయిన్ రాయబారి ఈజిప్టు ప్రభుత్వ విదేశాంగ శాఖకు అందచేశారు

బాటికన్‌కూడా ఫరూక్‌ను సూడాన్ రాజుగా గుర్తించినట్లే అని ఇక్కడి వారు చెబుతున్నారు బాటికన్‌లో ఈజిప్టు రాయబారిగా నియమింపబడిన అహమ్మద్ రఫీద్ తే అధికార పత్రాలపై ఈజిప్టు సూడాన్ రాజుగా ఫరూక్ సంతకంచేశారు ఆరాయబారి నియామకాన్ని బాటికన్ ఆమోదించిన కారణంగా ఫరూక్‌ను సూడాన్ రాజుగా బాటికన్ గుర్తించినట్లేనని ఇక్కడి రాజకీయ వర్గాలవారి అభిప్రాయం కాని ఈ అభిప్రాయం సరియైనది కాదని బాటికన్‌లోని ఈజిప్టు వర్గాలవారు చెబుతున్నారు

బియ్యం ధర

మద్రాసు, నవంబరు 30 ధాన్య సేకరణ ధర మరుబుక్కు శిఅణాలు పెంచినందువల్ల డిసెంబరు రెండో తేదీ నుంచి బియ్యం మద్రాసు బిడి ధర అర్ధణా చొ॥ పెరుగుతుందని ఆహారశాఖ ఉద్యోగి చెప్పారు

ప్రస్తుతం పచ్చిబియ్యం పడి 1 శి మొదటిరకం 0 11-6 ఉప్పుడుబియ్యం పడి 1 శి 0-9-6

మౌంట్‌బాటన్ దౌత్యం (65)

అలెన్ కాంబెల్ జాన్సన్

'హైద్రాబాద్ విషయంలో పటేల్ సమ్మతి లేకుండా ఏపని చేయడం సాధ్యంగాదు'

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 5, మార్చి 1948, శుక్రవారం

మౌంట్‌బాటన్ ఇవ్వాళ్ల ప్రొద్దున్నే హైదరాబాదుకు వెళ్లిపోయారు ఆయన పరోక్షంలో మౌంట్‌బాటన్ అధికార ప్రకటన ఉదంతాన్ని గూర్చి విచారణ ప్రారంభించారు ముందు నెహ్రూతో మాట్లాడాడట ఆయన అయితే అయి అయితే మీరు అన్నది బాగానే వున్నదన్నారు గాని, ఈ విషయంలో ఏమిచేసినా పటేల్‌ను అడిగి చేయవలసిందేగాని, తనకేమీ ప్రమేయంలేదని ఖచ్చితంగా చెప్పేశారు సంస్థానాలశాఖ మంత్రిగా పటేల్ అధికారాలకి లోగివున్న సమస్య ఈ హైదరాబాదు సమస్య అందువల్ల ఆయనతో ప్రస్తావించిగాని ఏమీ చేసేందుకు వీలులేదు మౌంట్‌బాటన్ ఆయన్ను ఈ మధ్యాహ్నం చూడ్డామను కున్నారుగాని, భోజన సమయంలో పటేల్‌కు గుండె జబ్బు బయటపడి చచ్చిపోయేటంత పని అయింది ఆయన మందం పట్టాడు ఎవ్వరూ ఆయన్ను చూసేందుకు, ఆయన ఒకరితో మాట్లాడేందుకు వీలులేదని డాక్టర్లు శాసించారు ఆ కాలానికి ఒక నియమంలేదు మేము ఈ దేశంనుంచి వెళ్లిపోయేటంత వరకు ఆయనకు ఈ జబ్బు బయంకాక పోవచ్చు

గాంధీ చనిపోయినప్పుడు స్వకాలం దాకా కలవాహికతోపాటు ఆ జబ్బు గంటలూవుండి, అసలే దుర్బలమైవున్న తన శరీరాన్ని మరింత వ్యధకు గురిచేసి, అల్పంగా ఆ తనుయష్టిలో వున్న బలాన్ని పటేల్ చాలావరకు వ్యయించి వేసుకున్నాడని నేను అనుకుంటూనే వున్నాను ఆ రోజున రాజఘాట్‌లో చూచినప్పుడు కాకు ఆయన జబ్బుగా వున్నట్లు, మూర్ఛపోవడానికి సిద్ధంగావున్నట్లు, కన్పించారు నిజంగా ఆయన స్పృహలోవున్నాడా అనిగూడా ఆ రోజున కాకు అనిపించింది గాంధీ హత్యవల్ల ఉద్భవించిన విచారం అంతా ఆయన పై పుకగిరిపింగలుగా పంగింది మరి భారతి అంతరంగిక శాఖా మంత్రిగా గాంధీ ప్రాణాన్ని రక్షించలేక పోయిందువల్ల దేశంలో బయలుదేరిన ఉచితానుచిత విమర్శనల మిత్తంగూ జాయన్ను చాలావరకు ప్రంగదీసినవింది ఇప్పుడు ఆయన ఈ విధంగా అజాగ్రత్త భాజనుడు కావడం అంటే ప్రభుత్వానికి ఏమీ తేలక అయిన విషయంకాదు దేశ బహిరంతర పరిస్థితి అంతాకష్టమైనకాలంలో చిక్కివుంది ఇప్పుడు అయితే కష్టపోతే అంతా ఇంకా మరినిష్ఠపై పోకుండ ఇదంతా చూచిన వాళ్లకు భారత ప్రభుత్వం నెహ్రూ పటేళ్ళ తే ఈ ఇద్దరి మహావ్యక్తులమీద ఎంతగా ఆధారపడి వున్నది స్పష్టంగా గోచరిస్తుంది

ఇంతకీ మన కథ అంతా హైదరాబాదు మంత్రివాలను గూర్చిన అధికార ప్రకటనను గూర్చింది మాత్రమే అందులో మౌంట్‌బాటన్ కోరిక మన్నిచేసి చెప్పాల్సినదేమీ, పటేల్ తుది నిర్ణయాన్ని కాదని ఇంకోవిధంగా దాన్ని వ్రాయించడానికి అయిన బాధ్యతను నెత్తిమీద వేసుకుంటామని ముందుకు వచ్చేవ్యక్తి ఒక్కడూ గూడా కన్పించలేదు అందువల్ల ఇప్పుడు యెట్టి అధికార ప్రకటనగాని వెలువడదని మౌంట్‌బాటన్ మౌంట్‌బాటన్‌తో ఆయన అన్న మాటలను బట్టిచూస్తే, హైదరాబాదు సమస్యా పరిష్కారం విషయంలో అసహనము అంతగా అవలంబించాలని ఈయన భావిస్తున్నట్లు అర్థంకాస్తోందుకు వీలు కల్గకుండావుంది హైద్రాబాదు లో రజాకార్ దౌర్జన్యం అరికట్టబడకపోయి పట్టయితే ఇండియాయూనియన్ నుంచి పోలీసు బలాన్ని పంపించి అయినా వారిని అణచడం అవసరమని ఆయన ఈ సందర్భంలో వాదించారు మరి అట్లా చేయడం సాధ్యమా అంటే, యథాశక్తి సమాధానాన్ని అట్లా చేయడం అసాధ్యం ఏమీ కాదని వ్యాఖ్యానం చెప్పారు పోతే ఇక హైద్రాబాదులో ఒక ప్రభుత్వంవుందిగదా! అది పిరిని ఏమిచేస్తుందో చూడాలా, వద్దా అన్న విషయం ఆయనకు పట్టలేదని అనుకోవడానికి వీలులేదు ఆ ప్రభుత్వానికి ఈ రజాకార్లను అదుపులో పెట్టే సామర్థ్యములేగు, అట్లా అదుపులో పెట్టాలన్న బుద్ధిలేదు ఈ విధమైన విక్రృష్టమైన భావం మస్తిష్కి కల్గిపోయింది

అయితే మౌంట్‌బాటన్ మాత్రం ఇండియా హైద్రాబాదు విషయంలో నైతికపథాన్ని, యుక్తమర్యాదమైన ఋజుమార్గాన్ని వదిలిపెట్టేందుకు వీల్లేదని భావిస్తున్నారు ఎందుచేతనంటే, అట్లాకాక మరి ఎట్లానడిచినా, తమ చెయిదములను ప్రపంచ రాజ్యాల ముందు సమర్థించుకోవడం కష్టమైపోతుంది అదీకాక ప్రస్తుత పరిస్థితులలో మౌంట్‌బాటన్ ప్రయత్నం కార్యమున్నీ చెబుతున్న పోలీసు చర్యకు కారకం కావడం కష్టం దిగడంకన్నా బుద్ధితక్కువపని ఇంకోటి లేదు లాయక్ అలీ తన రజాకార్లను ఏమిచేస్తాడో ఓపికపట్టి చూస్తూ కూర్చోడం చాలా మంచిమార్గం యథాస్థితి సమాధానాన్ని ఎట్లా అనులు జరుపుతాడో చూస్తాతయితే ప్రభుత్వాన్ని ఎంతవరకు నా పిస్తాడో గూడా చూడాలి ఇదీ మౌంట్‌బాటన్ అభిప్రాయం

ఆ తరవాత మౌంట్‌బాటన్ నాతో మున్షీనిగూర్చి ప్రస్తావించారు ఆయనకు శక్తివుంది, అందులో అనుమానం ఏమీ లేదు అయితే హైద్రాబాదు సమస్య వంటి సమస్యలను పరిష్కరించడానికి వుంటివలసిన చిత్తప్రవృత్తిగాని, రాజకీయ అభినివేశంగాని ఆయనకు వున్నాయా అన్నదే అసమానం సైలెంతో వ్యవహారం అంటే సయితం స్వతంత్ర విషయ వ్యాహృతిలో ఎంత ఓపిక చూపాలో అంత ఓపిక చూపవలసి వుంటుంది దానికితోడు మతింతో సంబంధం పెటుకొని విషయిష్టమైన బుద్ధికుశలత్వం గూడా వుండాలి

మౌంట్‌బాటన్ హైదరాబాదును వదిలిపెట్టి లండన్‌కు వెళ్లిపోయాడు తన వారంలో జరిగినట్లుగానే సమాలోచనలు ఇకముందుగూడా జరిగితే, అది కొలయాపనమే గాక వృథాప్రయాస గూడా అనిచెప్తానేమోనని మౌంట్‌బాటన్‌కు భయంగావుంది మరి మౌంట్‌బాటన్ లేక మౌంట్‌బాటన్ ప్రయత్నం కార్యమున్నీ చెబుతున్న పోలీసు చర్యకు కారకం కావడం కష్టం

సూయజ్ ప్రాంతంలో మరొక సంఘర్షణ

ఒక ఈజిప్షియన్ పోలీసు హననం

మరి ఇరువురికి గాయాలు

పోర్ట్‌సయీద్, నవంబరు 29: నేటి ఉదయం పోర్టుసయీద్‌లో ఈజిప్షియనులకు, బ్రిటిష్ సైనికులకు జరిగిన సంఘర్షణలో ఒక ఈజిప్షియన్ హతుడైనాడు మరి ఇరువురు ఈజిప్షియనులకు గాయాలు తగిలాయి

ఈజిప్షియన్ పోలీసులకు 'పూర్తిగా మరిచేటి రెండు బ్రిటిష్ మిలిటరీ బండ్లపైకి తుపాకులు కాల్చారని బ్రిటిష్ సైన్యాధికారులు ప్రకటించారు

ఈజిప్షియన్ పోలీసులు రెండు గంటలసేపు తుపాకీ కాల్పులు జరిగించారు గాయపడిన వారిలో ఒక ఈజిప్షియన్ కష్టమ్సు పోలీసు ఉన్నాడు బ్రిటిష్ సైనికులలో ఎవరికీ గాయాలు తగలలేదు యీ సంఘర్షణ డాక్ గేయ్యిపు సమీపంగా జరిగింది

ప్రవంద కార్మిక సమాఖ్య పరిశీలనాధికారి నియామకం

జనీవా, నవంబరు 29 సూయజ్ కాలువ ప్రాంతంలో బ్రిటిష్ సైన్యాలు ఈజిప్షియన్ కార్మికులచే నిర్బంధంగా పని చేయిస్తున్నట్లు ఈజిప్టు ప్రభుత్వం ఆరోపించినది సూయజ్ కాలువ ప్రాంతం దర్శించి ఆ ఆరోపణలను పరిశీలించి నిమిత్తం అంతర్జాతీయ కార్మికసమాఖ్య ఆఫీస్టెంట్ డైరెక్టర్ జనరల్ శ్రీ రఘునాథరావు నియుక్తులైనట్లు నేడిక్కడ అధికార రీత్యా ప్రకటన జరిగినది శ్రీ రఘునాథరావు నవ్వేవారం ఇక్కడినుండి సూయజ్ కాలువప్రాంతానికి బయలుదేరుతారు ఈజిప్టు ఆరోపణలను పరిశోధించవచ్చునంటూ బ్రిటను చేసిన సూచనపై ప్రవంద కార్మికసమాఖ్య శ్రీ రఘునాథరావును నియమించినది ఆయన చెన్నరాష్ట్రానికి చెందినవారు

సూయజ్‌లో సంఘర్షణ

సూయజ్, నవంబరు 29: గత పొయంకాలం ఇక్కడి పోస్కార్ గారిపన్ గేట్ వద్ద బ్రిటిష్ సైన్యానికి చెందిన కొందరినుండి ఉప్పుకర్రలు దొంగిలిస్తున్న ఈజిప్షియనులకు బ్రిటిష్ సైనికులకు సంఘర్షణ జరిగినది ఒక ఈజిప్షియన్ గాయపడ్డాడు

సూయజ్ కాలువ ప్రాంతంలో వ్యాపారం

కైరో, నవంబరు 29 సూయజ్ కాలువ ప్రాంతంలోని వ్యాపారస్థులతో ఉన్న కంట్రాక్టులన్నిటిని 60 రోజులపాటు స్థంభింపచేసే బిల్లును ఈజిప్టు వాణిజ్య శాఖా మంత్రి మరుసటి మంత్రివర్గ సమావేశంలో ప్రతిపాదించనున్నారు ఈబిల్లు అక్టోబరు 15వ తేదీ నుండి అమలులోకి వస్తుంది

బ్రిటిషు 'శ్వేతపత్రి' ప్రచురణ

లండన్, నవంబర్ 29 రేపటి ఏడాది డిసెంబరునుండి ఈఏడాది జూలైవరకు ఈజిప్టులోని బ్రిటిషు రాయబారి పర్లాల్ సీనియర్ ఈజిప్టు విదేశాంగ మంత్రితో జరిపిన సంభాషణలను పొందుపరుస్తూ బ్రిటిషు విదేశాంగ కార్యాలయం ఈరోజున ఒక శ్వేతపత్రం ప్రచురించినది

జూలై 6వ తేదీ సంభాషణలలో మధ్యప్రాచ్య రక్షణకు తయారుచేసే పథకంలో ఈజిప్టు పాల్గొనాలని బ్రిటిషు రాయబారి ఈజిప్టు విదేశాంగ మంత్రికి తెలియపరిచారు యుద్ధం సంభవించే పక్షంలో ఈజిప్టుపై ఏ దేశము దాడిచేయకుండా నిరోధించడానికి తగిన కట్టుదిట్టం జరుపుకోవాలనీ, లేకపోతే ప్రాగ్దేశాలు చేసే దాడి నుండి ఈజిప్టును రక్షించడానికి పశ్చిమ రాజ్యాల సైన్యాలు ఈజిప్టులో ప్రవేశించవలసి వస్తుందనీ ఆయన చెప్పారు

ఇది యుద్ధానికి సంబంధించిన వ్యవహారమనీ, సమితిపథ్య దేశాలుగా ఆయా దేశాల హక్కులు, పూర్వ శాఖాధికారం గుర్తించడంపైనే చర్చించాలి కాని ఇట్టి విషయాలపై కాదనీ ఈజిప్టు విదేశాంగ మంత్రి ఆయనకు సమాధానం చెప్పారు

బ్రిటిష్ సైనికుల ఉపసంహరణ

పోర్ట్‌సయీద్, నవంబరు 29 బ్రిటిష్ సైనికులను ఉపసంహరించడానికి ఈజిప్షియన్ పోలీసులతో జరుపుకున్న ఒడంబడిక ఇస్మాయిలియా, పోర్ట్ సయీద్, సూయజ్‌లకు మాత్రమే వర్తిస్తుందని బ్రిటిష్ సైన్యాధికారుల ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు ఆయాప్రదేశాలలో తీవ్రత తగ్గించడానికై ఈ ఒడంబడిక జరుపుకోవడమైనదనీ, దానికి మరుగా విధ్వంసకారులను అణచివేయడానికి ఈజిప్షియన్ పోలీసులు బ్రిటిష్ సైనికులతో సహకరించి పనిచేస్తారనీ ఆయన అన్నారు

స్టాలిను-మావ్‌సీటంగు

లండను, నవంబరు 30: బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిలుగారు డిసెంబరు మాసములో అమెరికా పర్యటి అటుపిమ్మట రష్యాకు పోవుటకు కూడా నిశ్చయించవచ్చు ఆయన అమెరికాకు వారోజులలోనే డిసెంబరు మాసం మధ్యలో చైనా కమ్యూనిస్టు నాయకుడైన మావ్‌సీటంగు సోవియట్‌తో మాట్లాడుటకై రష్యాకు వెడ్తారని లండనులోని కమ్యూనిస్టు వర్గాలలో కదలికలు ఎక్కువగా ఉన్నాయి చైనాయున్నూ రష్యా అనుసరించదగిన సమష్టి వ్యవహారధోరణిని నిర్ధారణ చేయడానికి పిరిస్థితి సమీపకాలమువుతారని చెప్పుకుంటున్నారు అయితే రాజ్యాల పరిమాణ పద్ధతి అమెరికాయన్నూ ఇంగ్లాండున్నూ అంగీకరిస్తాయని నేడు శుక్రవారమున చర్చిలు తీసికొని రాగల్గితే, రష్యా చర్చిలుకు స్వాగతమిస్తుంది లండనులోని కమ్యూనిస్టు వర్గాలవారు ఏమీ వ్యాఖ్యానం చేయక మౌనముద్ర వహించారు.

నిరాయుధీకరణపథకం

(1 వ పేజీ తరువాయి)

లోను, కార్యావరణలోను మాత్రం విభేదాలు ఉన్నవి

"పాకిస్తాన్, సిరియా, ఇరాక్‌లు సంయుక్తంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బ్రాజిల్ బలపరుస్తుంది పైతే ఆ తీర్మానంలో ఈ క్రింది రెండు మరకులు చేర్చాలి: (1) నాలుగు అగ్రరాజ్యాలకు అంగీకారం తుదిరూపంలో దానిని జనరల్ అసెంబ్లీకి నివేదించాలి (2) రాజకీయసంఘంలో వివిధ ప్రతినిధి వర్గాలవారు వెలిబుచ్చిన అభిప్రాయాలను ఉపసంఘం పరిగణించాలి" మూడు రాజ్యాల తీర్మానానికి అనుకూలంగా ఓటుచేయవున్నట్లు డొమినికన్ రిపబ్లిక్ ప్రతినిధి కూడా చెప్పారు

శ్రీ బి ఎన్ రావు తన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు.

పొయుధబలాలను, ఆయుధాలను పరిమితంచేసే మార్గాలు అన్వేషించడానికి మనం కృషిచేస్తున్నాము కాని, అన్నిపక్షాలవారికి సంతృప్తికరమైన పథకం లభించేది లేదని చెప్పడం కష్టం ఏదైనా అట్టి నిర్బంధాలు సక్రమంగా అమలుపరచడానికిగాను అంతర్జాతీయ వ్యవస్థలపై ఆధారపడడం మంచిదికాదు యుద్ధపరికరాల అభివృద్ధి ఉత్పత్తి పాయుధబలాలను పెంచడము నిరర్థకమనే విశ్వాసం ప్రతిదేశానికి కలిగేటట్లు చేయాలి ఇందుకుగాను మనమంతా ఒక విషయం గుర్తించాలి ఒకవంక యుద్ధపరికరాల నిర్మాణానికి అధికవ్యయంచేస్తూనుంటే మరొకవంక ఆకలిదారిద్ర్యము వ్యాధి మన సర్వనాశనాన్నే తలపెట్టుతున్నది దీనిని ప్రతిదేశము గుర్తించేటట్లు చేయడానికే ఇండియా ఈ తీర్మానం ప్రవేశపెట్టింది"

అంతకుముందు పశ్చిమ రాజ్యాధిపతుల రక్షణాపరాధం మించి యుద్ధసన్నాహాలు చేస్తున్నవని రైలో రష్యా ప్రతినిధి ఆరోపించారు అమెరికాపై దాడిచేయాలని ఏదేశము కోరడంలేదు అయినా 1950 తరువాతి అమెరికా తన సాయుధబలాలను రెండింతలుచేసినది" అనికూడా ఆయన చెప్పారు

సిరియాలో తిరుగుబాటు

(1 వ పేజీ తరువాయి)

కాళా మంత్రిగా వ్యవహరించడానికి దౌలాబీ నిశ్చయించారు

దీనితో ఈ విధంగా సైన్యం తిరుగుబాటుచేసి, ప్రభుత్వాన్ని కకావికలు పున్న సంఘటనలు ఇప్పటికీ జాలగ జరిగినవి

సిరియా అధ్యక్షుని భవనానికి కాపలా ఉంచబడినట్లు తెలుస్తున్నది

ప్రభుత్వ పునర్నిర్మాణ సమస్య

బయిరూట్, నవంబరు 30 నిన్న డమాస్కస్‌లో జరిగిన అరెస్టుల పరిణామంగా దేశంలో కల్లోలం సంభవించకుండా నిరోధించే నిమిత్తం సిరియా సైన్యాధికారులు ఉత్తర సిరియాలోని ప్రధాన నగరాలకు సంబడివట్లు తెలుస్తున్నది

సిరియా సైన్యం నిన్న దాదాపు 50 మందిని అరెస్టు చేసినట్ట

నూతన మంత్రివర్గంలో ఆర్థికశాఖా మంత్రిగా నియమింపబడిన పాప్యులర్ పార్టీసభ్యుడు ఆలీబోజో పారిపోయారట మరి ఇరువురు మంత్రులను సైన్యం అరెస్టుచేయకుండా విడిచిపెట్టినది

పార్లమెంటులో అధిక సంఖ్యాక సభ్యుల బలంకలిగిన పక్షం పాప్యులర్ పార్టీ ఆ పార్టీసభ్యులు లేకుండా పార్లమెంటు పనిచేయలేదు అందువల్ల నూతన మంత్రివర్గం నిర్మించి ఇప్పటి పార్లమెంటు రద్దుచేయవలసినదని కర్నల్ షిషాక్లీ అధ్యక్షుని కోరుతున్నారు

సయాం ప్రభుత్వ పునర్నిర్మాణం

(1 వ పేజీ తరువాయి)

చెప్పినా ఆ ప్రభుత్వంలో నే నాయక పదవిని అంగీకరించి నిల్లు తిరువ తీ ప్రధాని అయినాడు ఆ అధికారం స్వీకరించిన తరువాత ఆయన నాకాదళాన్ని దుర్బలంచేసి సైనిక బలాన్ని వృద్ధిచేశాడు

సంగ్రామ్‌కే తిరిగీ ప్రధాని పదవి

సింగపూర్, నవంబర్ 30 తాయిలాండ్ ప్రభుత్వాన్ని నిన్న పడగొట్టిన సైనిక నాయకులు తిరిగీ మార్షల్ సంగ్రామునకు ప్రధాని పదవినీ, వనకటి విదేశాంగమంత్రి పోర్కాన్ బాంబాకు తిరిగీ అదే పదవినీ ఇచ్చి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారట బాంకాక్ నుంచి ఒక విదేశ రాయబార వర్గోద్యోగి రేడియోద్వారా పంపిన వర్తమానంవల్ల ఈ విషయం తెలుస్తున్నది

నూనెకర్మాగారం

(1-వ పేజీ తరువాయి)

సామగ్రిపై రక్షణ పన్ను పెంచి దిగుమతి సుంకం వసూలు చేయబడదు

మద్రాసులో స్థాపించబడే రెండవ కర్మాగారాన్ని గురించి కాల్టెక్స్ ఆయిల్ కంపెనీ (అమెరికా) తో సంప్రదించే వారం ఇక్కడ సంప్రదింపులు ప్రారంభమవుతాయి బొంబాయిరాష్ట్రంలో నే స్థాపించబడే మరొక కర్మాగారం విషయమై బర్మాషెల్ ఆయిల్ కంపెనీ (బ్రిటిష్) తో సంప్రదింపులు జరుగుతున్నవి కాంటెర్డ్ ఆయిల్ కంపెనీతో చేయవున్న పద్ధతిలోనే తక్కంపెనీతోకూడా త్వరలోనే ఒప్పందం కుదరవచ్చునని తెలుస్తున్నది

కాంగ్రెస్‌కు 34 స్థానాలు

(1 వ పేజీ తరువాయి)

ఎన్నికైనారు ఇందులో ఒకరు కాంగ్రెసు (తోయంబత్తూరు) ఒకరు స్వతంత్ర (నిలాఖపట్నం షెడ్యూల్డు ట్రైబ్స్) ఒకరు కృషీకార్ లోక్ పార్టీ (చిత్తూరు షెడ్యూల్డ్ కాస్టు)

నామినేషన్ల పరిశీలన

విశాఖపట్నం జిల్లా

కాంగ్రెసుఅభ్యర్థిఉపసంహరణ

విజయనగరం ఏసెంబ్లీ సీటుకు పోటీచేస్తున్న విజయనగరం మహారాజా పూసపాటి విజయరామ గజపతిరాజుగారిని బలపరిచే వుద్దేశంతో కాంగ్రెసుపార్టీవారు అక్కడ నిలబెట్టిన అభ్యర్థి గొల్లు అప్పలనాయుడుగారు తమ దరఖాస్తును ఉపసంహరించుకొన్నారు ఈఉపసంహారణకు కాంగ్రెసువారి ఆమోదం వున్నదీ లేనిదీ తెలియలేదు

విజయనగరం రిజర్వుడు సీటుకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయదలచిన బంకుపల్లి ముత్యాలుగారి దరఖాస్తు సరిగా లేనందున నిరాకరింపబడింది

భీమునిపట్నం అసెంబ్లీ సీటుకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయదలచిన పులపా సరసింగరావు పాయుడుగారి దరఖాస్తులో ప్రతిపాదకుని పేరు తప్పగా సంపంధుడన వారి దరఖాస్తులు కూడా నిరాకరించారు

యలమంచిలి అసెంబ్లీ సీటుకు స్వతంత్ర అభ్యర్థులైన దుక్కిపత్తి గోపాలరావు, వాసుమూర్తి సన్యాసిరాజు పట్నాయక్‌గార్ల నామినేషన్లను పరిపట్నంలో రిటర్నింగ్ ఆఫీసరు అనంతి పద్మనాభన్ గారు నిరాకరించారు గోలుగొండ షెడ్యూల్డు ట్రైబ్స్ సీటుకు కృషిక్ లోక్‌పార్టీ అభ్యర్థి అయిన దేవూరు కొండలరావు, స్వతంత్ర అభ్యర్థులైన కంటా సుబ్బయ్య, లోసుడు గౌరునాయుడుగార్ల నామినేషన్లను కూడా నిరాకరించారు

గోలుగొండ జనరల్ సీటుకు కాంగ్రెసు అభ్యర్థియైన మర్రిస్వరాసమూచి రాజుగారి నామినేషన్ విషయం యింకా విచారణలోవున్నది

గుంటూరు జిల్లా

తెనాలిలోని రిటర్నింగు ఆఫీసరు ఎన్ ధనరాజుగారు యీ 28 29లలో తెనాలి అమృతలూరు, రేపల్లె, దుగ్గిరాల నియోజకవర్గాలలోవచ్చిన నామినేషన్లను పరిశీలించారు

దుగ్గిరాల నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి అయిన నూతక్కి వెంకటరంగారావుగారి పేరు ఓటర్ల జాబితాలో లేని కారణంచేత వారి నామినేషను త్రోసివేశారు

రేపల్లె అసెంబ్లీసీటుకు కాంగ్రెసు అభ్యర్థి అయిన కల్లూరి చంద్రమౌళిగారు మంత్రిహోదాలో ప్రభుత్వ నౌకరీ చేస్తున్నందువల్ల వారి అభ్యర్థిత్వం చెల్లనేరదని కృషిక్‌లోక్ పార్టీ అభ్యర్థి గొగినేని రామనాథం గారు చ ఎవ అభ్యంతరాన్ని రిటర్నింగు ఆఫీసరు త్రోసివేశారు

అమృతలూరు, తెనాలి అసెంబ్లీ సీటుకు కాంగ్రెసు అభ్యర్థులైన వెలువోలు సీతారామయ్య, ఆలపాటి వెంకట్రామయ్యగార్లు మద్రాసు ప్రభుత్వంవారివల్ల ధనసహాయం పొందుతున్న మోహన్ ఇండస్ట్రీస్ సంస్థ యేజింగ్ డైరెక్టర్లు అయివున్నందువల్ల వారి అభ్యర్థిత్వాలు చెల్లనేరవని కృషిక్‌లోక్ పార్టీ అభ్యర్థి రావి సత్యనారాయణగారు అభ్యంతరాలు చూపారు ఈ అ

నోటీసు

దుమూలముగా తెలియ చేయునది యేమనగా, వారు కాకినాడ రామకృష్ణారావుపేటలోయున్న [illegible] రెంటిట యిల్లు జా ప్యార్తితో సంపాదించుకుని యున్నాను [illegible] ఆ స్థిరయిలను యెవరికి యెట్టి హక్కులున్నా లేవు శీరం అప్పా[illegible] ప్రజలు లోపై [illegible] బుణములకు చేయకున్నట్లు వారు తెలియ వచ్చి వది [illegible] ఆస్తిని యెవరు బుణములు [illegible] అని నన్ను గాని ఆస్తినిగాని బయంధము చేయ నీరవు తెలియచేయదమైయున్నది

శీరం అప్పలస్వామి
7-11-51 కాకినాడ

రెండవ నోటీసు

ప్రిందుమూలమున తెలియ జేయనదేమనగా, 1952 వ సంవత్సరమునకు బందరు రేవుపట్టణ "క్లియరింగ్ హౌరింగు అండ్ ఫర్వార్డింగు" ఏజంటుగా అప్పాయింటు చేయుటకు సీలు పెండిల్లు కోరబడుచున్నవి వెలెక్టు చేయబడిన ఏజంటు "కాలు హెడ్డు" బదునుండి గాని "కాలు పైడు" పద్దనుండి గాని ఆహార ధాన్యములను దిగుమతి చేసుటకాని తన స్వంత గోదాములు పనుకు తీసికొని బిల్లి ఓడలు బందరు రేవులోపల్లి నుండి పరకు వారి గోదాములలో బోగ్రక్షి ఓడలు లోనికి ఎగుమతి చేయుటకు

(2) సీలు పెండర్లు కృష్ణా జిల్లా కలెక్టరువారి పేరుఅడ్రెసు 10-12 51 తేదీ మ 12 గంటలలోపుగా చేరులాగున పంపవలెను

(3) పెండరుయొక్క తీర్పు లు మరతులు పెండరు ఫారము లెజవాడ జిలా సప్లయి ఆఫీసు ఆర్కాంట్సు ఆఫీసువద్దనుండి పగలు 11 గంటలనుండి సాయంకాలము 5 గంటలలోగా కచేరి పని చేయు దినములలో పొందవచ్చును

(సం) పి యం నాయక్,
కలెక్టరు, కృష్ణా జిల్లా

దక్షిణ రైల్వే

పెండరు నోటీసు

"గుంటూరు, బెజవాడ మధ్య మంగళగిరి స్టేషన్ వద్ద ప్రయాణీకుల పార్కు కొరకు మంగళగిరి స్టేషన్ లిట్టింగుకు కంప్రూమెంట్" పనికి సీలు వేసిన పెండర్లు మైసూరులోని దక్షిణ రైల్వే జీఎయస్ ఇంజనీరుగారిచే కోరబడుచున్నవి

పెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను మైసూరులోని దక్షిణ రైల్వే జీఎయస్ అకౌంట్సు ఆఫీసరుకు రు 10/లు చెల్లించి ఫారము కరీదును చూపించినచో, రైజియల్ యింజనీరు నుండి పెండరు ఫారములు పొందవచ్చును ఈ సామాన్యమైన సందర్భములలో జాబితా చేయబడదు

మైసూరులోని దక్షిణ రైల్వే రీజియనల్ అకౌంట్సు ఆఫీసరుకు ముందుగా రు 4,000/ లు ధరావతు సొమ్ము చెల్లించి పత్రము కరీదు మ పెండరుతో జతపరిచి పంపవలెను

పెండరర్లు నిర్ణీతమైన ఫారములో అవసరమైన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు సంపాదించి దానిని పూర్తి చేసి పెండరుతో పంపవలెను పనిలో కంట్రాక్టరు భాగము యొక్క విలువ సుమారు రు 2 00,000/ లు

తక్కువ పెండరును గాని మరియే పెండరునుగాని అంగీకరించవలసిన బాధ్యత రీజియనల్ ఇంజనీరుకు లేదు

పెండరు నోటీసు

కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, పెద్దాపురం తుని రామచంద్రపురం, పిఠాపురం (ఎజన్సీ) వెంకటాయపాలెం (ఎజన్సీ)లలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ది 1-4 52 నుండి ఒక సంవత్సరానికు భోజన సామగ్రిని ఆసుపత్రులకు కాపలసియుండు తిదితిరి అన్నవులను సప్లయి చేయుటకు సీలు వేసిన పెండరు దిగువ తేది వుదారు వె 02 జనవరి 8 మంగళవారం మ 2 గం ల వరకు తీసికొనుచున్నను పెండరు నిబంధనల యొక్కయు వస్తువుల షెడ్యూలు యొక్కయు, అచ్చు ఫారములయొక్కయు కాపీలు ఫారముల పెట్టు 1 కి నాటి ఖరీదు క్రింద రు 1/ అమ్మకపుపన్ను క్రింద మూడుదమ్మిడీలు చెల్లించి దిగువ సంతకమువారు వద్దనుండి పొందవచ్చును పేటి ఖరీదు ప్రభుత్వపు రైజరీకి "XXVII - మెడికల్ మిసెలేనియస్ లెక్కకు జమకట్టి, అదలామను ఇచ్చి అమ్మకపుపన్ను నగదున చెల్లించిన పిమ్మట పొందవలెను

ప్రతి పెండరు ఫారము లోను ది 1 10 1951 వ గాని ఆ తరువాతగాని పేకరింపబడి తమ పేర్లా రచేవ్రాలు చేసి వ సూపెర్వైజర్ సర్టిఫికెటును లేక ఒక గజెటెడ్ ఆఫీసరుచే అటెస్టుచేయబడిన దాని కాపీని నిర్ణీత ఫారములో రాబడిపన్ను వెరిఫికేషను సర్టిఫికెటును చేర్చి పంపవలెను

(సం) సి సీతారామరాజు
యం బి బి యస్, డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్ తూ గో జిల్లా, కాకినాడ

రేడియో

డిసెంబరు 2 ఆదివారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా 7 15 మద్రాసు (వి) వరకు 7 30 మద్రాసు (ఎ) వరకు 8 ఆ గ్రమువరకు మ 1 మద్రాసు వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1 40 హిందీలో వా 1-50 తెలుగున వా 4 బొమ్మరిల్లు నిర్వహణ ఏనిది కాపేశ్వరరావు ఏలవుపాలు పోయిరి పోయిన్న నాటక కొత్త వలు పాలు జంగేవతకక తపాలవ ఏ చిలుక వలుకుల సెలవు

సా 5 30 తిరుపతూర్ యతిరాజులు కారి నెట్ 5-50 ఎస్ ఏ పీ ఈ 6 10 పాపిక ప్రకటనలు వాతావరణము 6 20 గీతము జరి (వి) ఎం వేణు 6 30 గ్రామము కార్యక్రమ పార గరగర ఉ గ కథ బాబూరి వె కలరత్న పారి 7 తెలుగున వా 7 15 గ్రామము కార్యక్రమం పార గరగర వె దవరాగ 7 30 తిరుపతూర్ యతిరాజుల కారినెట్ 7 45 ఆడుపిక భావ ప్రవ రమ భౌకరాగ్రము అర్థాత్మిక పింకత ప్రవ గం విస్వా అప్పారావు 8 పొన్కా రామమూర్తి 9 ఆ గ్రమువ వా 9 15 గ్రీతల కోరిన రికార్డులు 9 30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము 7-30 ఉదయగానము (వి) 8 ఆ గ్రమువ వా

మ 1 మనకార్డ్ ఎస్ ర గరజాల అర్కెస్ట్రావారా 1 30 గీతము జరి (వి) ఎం ఎం ద దపాణిదేశగర్ ఏ జాగేశ్వరరావు హేమ శ మాలరి 1 40 పి డిలో వారు 1-50 పిరిం న గీత (వి) శ 10 గానమంజరి (వి) 4 30 వి ధు తమిళగీతకాసంధ్యము తిరువన ది 5 విత్తూర్ ఏ రామ ప్రక 4 మియాశమున భూవ 4-15 కన్న రమునవాటక 4 30 పాశ్చాత్య సంగీత (వి)

సా 5 30 పి ఆర్ రత్నం 6 ఆ గ్రమువ వా 6 10 పాపిక ప్రకటన వాతావరణము 6 10 ఎ ఎల్ మంగళ 6 40 టి ఎస్ నాయ దేవన్ 7 30 గీతమంజరి (వి) 7 4 (వి) వరకు 9 అంగమువ వా సేలం శ్రీ రేకర 9 45 పాశ్చాత్య సంగీతం (వి) 10 30 ముగి పు

మద్రాసు (వి)

ఉ 7 తెలుగున వా 7-15 ఉదయగానము (వి) విత్తూర్ సుబ్రహ్మణ్యపిళ్లై ఎస్ శ కీర్తన 7 30 పి ం కార్యక్రమ తమిళమున 8 (ఎ) వరకు

మ 1 (ఎ) వరకు 1-30 అంగమున వా పిరిం న గీతం (వి) మ పసాం పి శాస్త్రమత అక మాలేక్ 1-50 తెలుగున వా 3 పేజవు నిలయ విద్యా సుధ 2 15 అనిపిరుపు నిర్వహణ న్యాయత రావువారావు రాతి దిన్నిపి వారి ఉత్తరాంగ ఏ జగాధార నాటక నికరకు కరణ మూరెను గుకవుంకు జోహార్ పాం పోజామ పాం 3 (ఎ) వరకు 4 కడ ం (వి)

సా 5 30 (ఎ) వరకు 6 15 పాయ సంగీతం (వి) 6-30 గ్రామము కార్యక్రమం 7 తెలుగున వా 7 15 గ్రామము కార్యక్రమం 7-30 (ఎ) వరకు 7 45 కి ఆనిం 8 15 లాల్‌గుడి శ్రీ జయరామన వయోలిన్ 9 (ఎ) వరకు 9 45 గ్రీతలుకోరిన రికార్డులు 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ 7 తెలుగున వా 7-15 తెలుగు హిందీలో వేద కార్యక్రమ సమీక్ష 7-30 పి క్లెప్పు 7 50 వైయంటిమాల (వి) 8 అంగమున వా 8 15 ఎ కె రాయుడేవి ఎ కె వె వ్రాత్ 8 30 వి రాన్యరావు 9 15 బాలవినోదం తిర్పు నాటక రచన కె పీతారామయ్య సంగీతం మామయ్య బృందగానము బాంగోషి

మ 12 30 అక్రమమన్నన్ (వి) 1 హిందీలో పిల్లల కార్యక్రమం 1-30 ఆంగ్లమున వా 1 40 గీతమంజరి (వి) 1 50 తెలుగున వా

సా 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆ గమున వా 6-10 పాపిక ప్రకటనలు 6 20 మదర్‌కేర్ అనిపిలిచి 6 35 అనకా వక్రమిలా 6 45 గ్రామసీమ కర్నాటకీతం బాబా దాస్ తోపి 7 తెలుగున వా 7-15 గ్రామసీమ పతి పక్కాలాయ్ హరికథ చేయాలి కరమ హరి వారి విశేషాలు మార్కెటు రరణ వాతావరణము 8 15 వస్త్ర కవితాసామగ్రి ప్రకటనవివరణము ప్రవంగం వి రామదాస్ 8 30 పోతశేశరావు 9 అంగమున వా 9 15 హి రీలో వా 9 30 ఎస్ వాగేశ్వరశాస్త్రి 10-15 ముగి పు.

క్రయిస్తవ ప్రతినిధుల రాయబారం

మద్రాసు, నవంబరు 29: భారత క్రయిస్తవ సంఘ కార్యాచరణసంఘ పక్షాన డా॥ చెరియన్, శ్రీ దొరైరాజ్ టి కె ఎం విల్సన్ గారలు నేడు మద్రాసు ముఖ్యమంత్రి విద్యామంత్రి, గ్రామాభివృద్ధిశాఖ మంత్రులను కలుసుకొని హరిజన విద్యార్థులకు హైస్కూళ్లలో ఇచ్చే జీతపు మినహాయింపు పొందే రాయాలు క్రయిస్తవమతం పుచ్చుకున్న హరిజనులకుగూడా ఇవ్వాలి చాలని కోరారు క్రయిస్తవకళాశాలు నడిపే హైస్కూళ్లకు ఎండోమెంట్సు లేకుండా చేయాలని కోరారు ప్రభుత్వం వారు ప్రస్తుతం ఈ విషయం ఆలోచిస్తున్నారనీ ఎన్నిక లయ్యేవరకు ఏమీ జరగదనీ తెలుస్తోంది

గవర్నమెంట్ సొలిసిటర్

మద్రాసు నవంబరు 29 మద్రాసు ప్రభుత్వంవారు గవర్నమెంటు సొలిసిటర్‌ను ప్రస్తుతానికి నియమించడం లేదనీన్నీ గవర్నమెంటు పీడరే వారి పని చూస్తారనీ తెలుస్తోంది

ఉద్యోగ వార్తలు

మద్రాసు, నవంబరు 29 వి బి వేదపురిగారు బళారిలో ట్రెజరీ ట్రెయినింగ్ అయినతర్వాత చిత్తూరుకు జిల్లా భీమశంకరంగారిస్థానే ట్రెజరీ డిప్టీ కలెక్టరుగా నియమింపబడ్డారు భీమశంకరంగారు కర్నూలుజిల్లా మార్కాపురం ప్రాంతాల శాంతి భద్రతల ప్రత్యేక డెపికలెక్టరుగా పనిచేస్తారు

తూర్పు గోదావరి జిల్లాలో తమ యథాపూర్వ ఉద్యోగానికి డి కృష్ణమూర్తిగారు తిరలింపబడినందువలన అనంతపురంజిల్లా పప్లయి ఉద్యోగి జి డి జేమ్సు గారు కడప కలెక్టరుకు ఎన్నికల చూచేందుకు పర్సనల్ అసిస్టెంటుగా నియమింపబడ్డారు

బళారి డి ఎస్ ఒ కె వి శాంతప్ప రావుగారు బళారి రోడ్డు పనులకు భూమి సేకరణకు స్పెషల్ డెపికలెక్టరుగా నియమింపబడ్డారు

ఆర్ పంచిక్షపాదంగారి కొలవు ఉపసంహరింపబడి వారు డిసెంబరు 1 వ తేదీనుంచి భూదీ ఆఫీసరుగా పని చెయ్యడానికి అనుమతింపబడింది

జి వా సుబ్బయ్యనాయుడుగారి ఉద్యోగిమహ్మద్ ముస్తాఫాఖాన్ గారికి డిసెంబరు 9 వరకు సెలవు పొడిగింపబడింది

ఉస్మానియా వైద్యకళాశాల

మెడికల్ కౌన్సిలు సిఫారుకు ఆమోదం

హైదరాబాదు, నవంబరు 29 బొంబాయి మద్రాసుల్లో వలెనే ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంటే వైద్యకళాశాలప్రిన్సిపాలుకూడ అయివుండాలని ఇండియన్ మెడికల్ కౌన్సిలువారు చేసిన సిఫారుసు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛాన్సలరు పల్లోడీగారు సమ్మతించారు

విద్యావిధాన సంస్కరణ

ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యాయ ప్రణాళిక

విజయవాడ, నవంబరు 28: రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యాయ మహాసభ (క్రస్వస్థ) విద్యా విధాన సంస్కరణకు దేశం పాఠశాల నిర్వహణను ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా మార్చుటకు ఒక ప్రణాళికను తయారుచేసి ఆమోదించినది ఈప్రణాళికను అమలుపరుస్తామని వాగ్దానం చేసిన ఉపాధ్యాయ అభ్యర్థులు నేడు జరిగే ఎన్నికలలో గెలిచిందువల సీంది గా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారందరికీ మహాభి విజ్ఞప్తిచేసింది విద్యా విధానాన్ని పూర్తిగా సంస్కరించాల్సిన అవసరాన్ని ప్రజలలో అన్ని వర్గాల వారు గుర్తించినా, కాంగ్రెసు ప్రభుత్వాలుమాత్రం సంస్కరణపూనుకోలేదు నిర్బంధ ప్రాథమిక విద్యను అమలుపరచవెంగాని, విరివిగా పాఠశాలలను కళాశాలలను నెలకొల్పడంగాని చేయలేదు

"ఉచితంగానిర్బంధంగా ప్రాథమిక విద్యాబోధనను అమలులోకి తేవాలి ప్రైవేటు సిబ్బందిని ఇచ్చే విషయంలో కులం ప్రధానంగా కాక విద్యార్థులు ప్రధానంగా గణించాలి విద్యార్థుల ప్రవేశ దరఖాస్తులలో, మతిముసలము శిక్షక రద్దుచేయబడాలి"

విద్య దేశభక్తి ప్రబోధకరంగా ఉండాలి పరిశోధన రంగంలో విద్యార్థులకు శిక్షణలివ్వాలి మతివిశ్వాసాలతో లిక్షిపోకుండా విద్యార్థులు మనస్సునుండి మూఢనమ్మకాలను, అవాస్తవిశ్వాసమును పారద్రోలాలి ప్రాథమిక విద్యా దశలోనే ఆధునిక పాంకేతిక విద్యాబోధనకు అవకాశం కల్పించాలి అన్ని కాస్త్రాలలోనూ ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరగాలి" అని ప్రణాళికలో మహాసభ పేర్కొన్నది

విద్యాశిక్షణకు తగినంతి ద్రవ్యాన్ని బడ్జెటులో కేటాయించాలనీ, విద్యా సంస్థలలోనూ వెలుపట ఉపాధ్యాయులకు విద్యార్థులకు ప్రాథమిక, పౌర హక్కులకు తగిన రక్షణ యివ్వాలనీ, రాజ్యాంగచట్ట ఆశయాలకు విరుద్ధంగా ఉన్న ఉత్తర్వులను రద్దు చేయాలనీ, భారీ యెత్తున వయోజన విద్యా శిక్షణకు అవకాశం కల్పించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

ఒరిస్సా ప్రధాన న్యాయమూర్తికి కటకం ఆంధ్రుల సన్మానం

కటక్, నవంబరు 26: ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా యిటీవల నియమితులైన బమ్మిడి జగన్నాథదాసు పంతులుగారిని సన్మానింప కటకం ఆంధ్రులు సభచేశారు ఈ సన్మానానికి కృతజ్ఞత చెల్లిస్తూ, తాను ఏ కొంచెమైనా ప్రజాసేవ చేసి వుంటే, అది బాధితి అనుదరు బృందంలో ఒకరుగా మాత్రమే చేశానని పంతులుగారు అన్నారు ఆంధ్రులంతా ఏకమై, ఆంధ్ర జాగరికత, వైజ్ఞానిక సాంప్రదాయాలను పోషించుకోవాలని హితవు యిచ్చారు కందుల అదినారాయణ, బి సుబ్బులక్ష్మిగార్ల పాటకచేరీలు జరిగాయి హరికథా కాలక్షేపం చేసిన కె బాలబ్రహ్మానంద దాసుగారికి స్వర్ణ పతకం బహూకరించారు సి రామన మూర్తిగారు అతిథులకు స్వాగతం చెప్పారు ఎం ఎస్ రావు, పి వి బి రావు, కె ఎస్ ఆర్ మూర్తి, ఎ ఎల్ జి రావు ఎస్ ఆర్ స్వామి, ప్రొఫెసరు కె ఎస్ ఎల్ మూర్తి, కె రామమూర్తి (ఐ ఎ ఎస్), ఎల్ నారాయణరావు, జి నాగభూషణం, వె కె పి పాపట్ల, పి బి రామమూర్తి ప్రభృతులు సన్మాన సభకు హాజరైనారు

లోకోద్ధరణ సంఘ ఉద్యోగి

మద్రాసు, నవంబరు 29: లోకోద్ధరణసంఘ ప్రవీణసంఘానికి సంబంధించిన ఉద్యోగి ఎస్ వి ఎస్ రాఘవాచారిగారు నేడు అభివృద్ధిశాఖ కార్యదర్శి మోటూరి ప్రభుగారి వి చూచి రిగ్నేటి గనులకూర్పు ప్రవీణునిపంపే విషయంలో చర్చలు జరిపారు

మధురకు సర్క్యూట్ హౌస్

ఒకలక్ష రూపాయలు వెచ్చించి మధుర నగరానికి ఒక సర్క్యూట్ హౌస్‌ను మదరాసు ప్రభుత్వం నిర్మించారు

మునిసిపాలిటీల చట్టాన్ని సవరించి సంవత్సరం చివర మునిసిపాలిటీల ఖాతాలలో లక్షన్నర రూపాయలు నిలవ ఉండాలి కాని మద్రాసు కార్పొరేషన్ 1951-52 బడ్జెట్‌లో ఆ మొత్తం లేదనుటవల్ల కార్పొరేషన్ ఆర్థిక వ్యవహారాలు అసంతృప్తికరంగా ఉన్నవనీ ఆ నిలవను సేకరించే నిమిత్తం కార్పొరేషన్ తన ఖర్చులను బాగా తగ్గించుకోవాలనీ మద్రాసు ప్రభుత్వం 29 వ హెచ్చరించింది

సుడాన్ స్వాతంత్ర్యపోరాటంలో భారతదేశ తోడ్పాటుకు అభ్యర్థన

ఐక్యరాజ్యసమితికి నివేదించడానికి జాతీయనాయకుల నిర్ణయం

ఖార్టూమ్, నవంబరు 28 తమ జాతీయ స్వాతంత్ర్యపోరాటంలో ఇండియా తనకు మార్గదర్శకం కావాలని సూడాన్ ప్రజలంతా భావిస్తున్నట్లు ఇద్దరు రాజకీయవర్గాలవారి వైఖరుల వల్ల వెల్లడిఅవుతున్నది

ఇప్పుడు సూడాన్‌లో ఏర్పడివున్న ప్రతిష్టంభనాన్ని పరిష్కరించాలంటే అందుకు స్వాతంత్ర్య ప్రహసనం ఒక్కటేమార్గమని ఇండియాసమితిలో అవసరం వచ్చినప్పుడు వాదించవలసి వుంటుందని చాలా రాజకీయశాయకులు భావిస్తున్నారు

సూడాన్‌లో భారతదేశంయొక్క ప్రాముఖ్యం ఖాగా కన్పిస్తున్నది ఏ కార్యాలయంలో చూచినా, ఇండియాసూర్పి పత్రికలు కన్పిస్తాయి ఏ కాయకుని పుస్తక భాండారంలో నైనా గాంధీ ప్రాసిన పుస్తకాలు, నెహ్రూ ప్రాసిన పుస్తకాలు ఎక్కువగా వున్నట్లు గోచరిస్తుంది సూడాన్ వాయకులు పి టి ఐ విశేషరిశ్రీ శేషరాంతో మాట్లాడుతూ, గాంధీ, నెహ్రూలు మాకు రాజకీయదృష్టిని ప్రబోధించారు సూడాన్ కూడా ఇండియా అనుసరించిన మార్గాన్ని అనుసరించడం తప్పదని మేమంతా భావిస్తున్నాం అని అన్నారు

సూడాన్ రాజ్యాంగ నిర్మాతల్లో ఒకడైన మహమ్మద్ అహ్మద్ మహబూబ్ ఇండియా సూడాన్ స్వాతంత్ర్యాన్ని సమయం వచ్చినప్పుడు బలపరుస్తుందని 1947 లో లేక్ సక్సెసులో తనకు విజయలక్ష్మి పండిట్, శ్రీ బి ఆర్ సేన్‌లు హామీనిచ్చినట్లు శ్రీ శేషరాంకు చెప్పారు

సూడాన్ రాజ్యాంగ కమిషన్‌తో వచ్చిన అభిప్రాయభేదాలు కారణంగా, ఆ కమిషన్ సభ్యత్వానికి రాజీనామాచేసిన వారిలో ఈయన కూడా ఒకరు

ఈ విధంగా ఆ కమిషన్‌నుంచి రాజీనామాచేసిన అర్హులు సోషలిస్టు ప్రకటన చేస్తూ సూడాన్ సార్వభౌమాధికారాన్ని గూర్చి వచ్చిన అభిప్రాయభేదాలే ఇందుకు కారణమని వివరించారు తుదకు 1899 కాన్‌డోమినియం ఒప్పందాన్ని రద్దుచేసిన కారణంగా సూడాన్ రాజకీయాలలో నివారితస్థితి ఏర్పడిందని వీరి వాదం

ఈ స్థితి ఏర్పడిందికాబట్టే ఇప్పుడు రాజ్యాంగ రచనసమర్పూర్తి ఆలోచనలు వచ్చాయి అయితే ఆ రాజ్యాంగంలో సూడాన్ సార్వభౌమాధికారం విషయమై పక్షాల మధ్య అభిప్రాయభేదాలు రాగా గవర్నర్ జనరల్ దాన్ని రద్దుచేసి తాను కమిషన్‌లో రాజీనామా ఇచ్చిన అర్హుడు ఈ అధికారం సమితిపరంగా వుండాలన్నారు తిక్కవారు అట్టి మార్పు అవసరమని, అది ఎన్నికలుజరిగి పార్లమెంటు ఏర్పడి, భాగ్యశాయుతమైన ప్రభుత్వం ఏర్పడేదాకా బ్రిటన్ చేతుల్లో నే వుండటం ఉచితమని వాదించారు దానితో ఈ ప్రతిష్టంభనం ఏర్పడింది

అయితే, అధికారుల అండగూడా బాగావున్న ఈ రెండో అభిప్రాయం దేశంలో చలామణీ అవుతుందని రాజకీయ వర్గాలవారెవ్వరూ భావించడం లేదు గవర్నరు జనరల్ ప్రసాదించనున్న రాజ్యాంగాన్ని ఒక్క ఉమ్మా పార్టీవారు తప్ప మరెవ్వరు అంగీకరించే సూచనలు కన్పించడంలేదు తమ ఉమ్మా పార్టీ (ప్రజాపార్టీ) అదినుంచి సూడాన్ బ్రిటిష్‌వారి మద్దతుతో బ్రతుకుతూ వచ్చింది

అదికాక ఇంతవరకు మనిషంటే ఈజిప్టు - సూడాన్ సమీకరణాన్ని వాంఛించే అన్‌బిగ్గాపార్టీ ఈ రాజ్యాంగ కమిషన్‌ను బహిష్కరించింది అంతకుముందు జరిగిన ఎన్నికలనుగూడ బహిష్కరించింది అందువల్ల ఈపార్టీ ఇప్పుడు కొదుగదా ముందుగూడా గవర్నర్ జనరల్ విధానాన్ని వర్తిస్తుందని ఆనుకోవడానికి వీలేమీ లేదు ఇక మిగిలిన సేమనల్ ఫ్రంటు అదిగా గల ఇతరపార్టీలు ఆకమిషన్‌నుంచి రాజీనామా ఇచ్చారు గనుక, ఈ గవర్నర్ జనరల్ రాజ్యాంగాన్ని ఎట్లా గూ ప్రతిఘటిస్తాయి కురి బ్రిటన్ 1899 ఒప్పందం రద్దయినట్లు భావించడంలేదు కాబట్టి ఈ తీర్మానాలను వేటిని అంగీకరించదు అధికారాన్ని సమితిపరం చేయడానికి ఒప్పకోదు ఈ విధంగా అసలు సూత్రాలసమస్యగాక, అనుసరించవలసిన విధానం విషయమై వచ్చిన తగాదాలో సూడాన్ భవిష్యత్తంతా ఇరుక్కొని పోయివుంది

రాదప్ప వాయర్, రాఘవపిళ్లై

చెల్లప్ప, జోసఫ్ అనే వలుగురు మళయాలీలు ఈమధ్య పెరాంగు పోవాలనీ పళనిస్వామి గౌండర్ అనే వ్యక్తి ఆలోచిస్తున్నట్లు పసికట్టి, తాము కూడా అక్కడికి వెడుతున్నామని చెప్పి నమ్మించారు టిక్కెట్టు కొంటామని చెప్పి అతన్ని వెంటపెట్టుకుని జనరల్ పోస్టాఫీసు దగ్గరకువెళ్ళి, ఇదే ఆఫీసు టిక్కెట్టు తెస్తామని చెప్పి 100 రూపాయల నోటు తీసుకుని పారిపోయారు

ఎళనిస్వామి గౌండర్ పోలీసులకు ఫిర్యాదుచేశారు వారు వలువురిని 100 రూపాయల నోటుతో సహా పట్టుకొన్నారు

పంచవర్ష ప్రణాళిక

తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య మండలి విమర్శ

కాకినాడ నవంబరు 30 తూర్పుగోదావరి జిల్లా వాణిజ్యమండలి సభ్యులు యిటీకల శ్రీ రామమూర్తిగారి అధ్యక్షతన సమావేశమై పంచవర్ష ప్రణాళికాంశాలను గూర్చి చిరుత విమర్శలు చేశారు

ఈ ప్రణాళికలో 21వ అధ్యాయం (పరిపాలన వ్యవహారాలకు సంబంధించినది) అమలు జరుగటం పై నే ప్రణాళికయొక్క ఫలితాలు ఆధారపడి వుంటాయి కంట్రోళ్ళ మనుగడ మూలంగా అవినీతి పెరగటం అనివార్యం

ఆర్థికపు చిక్కులన్నిటికీ పుట్టతిని అధికం చేయటం ఒక్కటే పరమావధం ఈ విషయంలో కంట్రోళు ఎంతమాత్రమూ సహాయకారులు కావు

పంచవర్ష ప్రణాళికను బట్టి చూస్తే దేశానికి అవసరమైన ప్రాథమిక పరిశ్రమలు ఏవి అభివృద్ధి అయ్యేట్లు తోచదు భూగర్భం లోగలవాటిపంపదనం వినియోగానికి రెచ్చే విషయంలో యితోధిక శ్రద్ధ అవసరం

జాతీయ భావాన్ని పుష్టిపింపచేసే విధంగా విధానాన్ని మార్పుచేయటానికి యీప్రణాళికకర్తలు హామ్చు ప్రాధాన్యమిచ్చి, అందు కొంతిబట్టు ప్రత్యేకించి వుండవలసింది

కంట్రోళ్ళు వుంటున్న పరిశ్రమల విషయంలో, యిప్పుడు చక్కెర విషయంలో లాగా, మిసులు పుట్టతి పరకును స్వేచ్ఛగా విక్రయించు కొనే అవకాశం పారిశ్రామికులకు కల్పించటం అవసరం

ఈప్రణాళికను ఆచరణలోకి తేవటమనేది ఎన్నికలు పూర్తిఅయి క్రొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే జరుగటం మంచిదని వాణిజ్య మండలి అభిప్రాయపడు తున్నది స్వ వి

అడవికాశు మంత్రికి నివేదిక

పాలకరం, నవంబర్ 20: విశాఖపురం అడవులు ప్రభుత్వపరమైన వాటి నుంచి వాటిలో కష్టేలు కొట్టించే ఏర్పాటు జరగటంలేదనీ, ఆ కారణంగా కొండజాతులవారికి పని దొరకటంలేదనీ ఆఖిలభారత ఏకెస్సీ ప్రజల సంఘ ప్రధాన కార్యదర్శి ప్రతివాది భయంకరం రంగాచార్యులుగారు అడవి శాఖమంత్రి కళా వెంకట్రావుగారికి యీ 16 వ రాజమండ్రిలో విన్నవించారు మామూలుగా అడవి పరుకులను విక్రయించుకొనే హక్కును వేలం పెయించి, వీరైనంత త్వరలో వంట చెరుకుకు ప్రజలబాధ తగ్గించమని అర్థించారు

సత్తెనపల్లిలో కవి సమ్మేళనం

సత్తెనపల్లి, నవంబరు 24 పాటిబండ్ల వీరయ్యగారివర్ధంతి సందర్భంలో యిక్కడ అష్టావధాని కొండవీటి వేంకటకవిగారి అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది చి॥ ఆయమ్మతీ ప్రార్థనా గీతాలతో సభ ప్రారంభమైంది దేశాభ్యుదయ్యతికోహదమిచ్చువదే కవితయిని అన్నారు కొండూరి వీరరాఘవ చార్యులుగారు పూర్వాంధ్ర ప్రతిధ్వని కొనియాడి "అనురాధవి" అనే కవియరచనను చదివి వినిపించారు రైతుకు ప్రభుత్వానికిగల సంబంధాలను వివరిస్తూ రైతులను ప్రబోధిస్తూ భీమిరెడ్డి వెంకటప్పారెడ్డిగారు కొన్ని పద్యాలు చదివారు కృంగి కృశిస్తున్న రైతు పైకవులు తమ దృష్టిని ప్రసరించాలని హెచ్చరిస్తూ పులికర్తి సుబ్రహ్మణ్యంగారు ప్రసంగించి తాము రచించిన పద్యాలు కొన్నింటిని ఇచివారు కె సి జాన్‌గారు "బహిష్కరణ" "పంతులు" అనే కావ్యాలనుండి, కొల్లా కృష్ణారావుగారు "రారాజు" అనే కావ్యంనుండి పద్యాలు వినిపించారు కవులు తమ కవితలను చెప్పకొనటమేగాక దేశానికి భావి కార్యక్రమము చూపించాలని కోరుతూ స్థానిక పాఠశాలప్రధానోపాధ్యాయుడు ఎం ఎల్ సుబ్బయ్యశాస్త్రిగారు ప్రసంగించారు వై వి అళ్వేదవారాయణగారు కవి సమ్మేళనం జరిగినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు

తెలుగు కవి సమ్మేళనం జరుపనిశ్చయించి అందుకు నిర్వాహకుడుగా కొల్లా శ్రీ కృష్ణారావుగారిని నిర్ణయించారు ప్రస్తుత సమ్మేళనంలో పాల్గొన్న కవులను సభ్యులనించారు బోడి పూడి వెంకట్రావుగారి వందనాలతో సభ ముగిసింది (స్వ వి)

ఆహార సేరాలు

చిత్తూరు, రామనాథపురం జిల్లాలు మినహా మిగిలిన రాష్ట్రంలో అక్టోబరు 31 వ తో అంతమయ్యేపక్షంలో 720 ఆహార సేరపు కేంద్రాలు తీర్పులు ఇవ్వబడినవనీ, ఇందులో ఎక్కువమంది పేదవారు ఉన్నారనీ జనసామాన్యాలు రు 1 నుంచి రూ 500 వరకు ఉన్నవనీ మదరాసు ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది

శేషగిరి (29), వరదరాజన్ (30) అనే ఇద్దరు ఖైదీలు నిన్న రాత్రి మద్రాసు సెంట్రల్ జైలునుంచి తప్పించుకుని పోయినారు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

హైద్రాబాద్ కమ్యూనిస్టుకు మరణదండన

సుప్రీంకోర్టుకు అపీలు చేసుకోడానికి అనుమతి నిరాకరణ

హైదరాబాదు, నవంబరు 29 మెదక్ ప్రత్యేకన్యాయస్థానే మరణశిక్ష విధింపబడిన కమ్యూనిస్టు రాజు కోటయ్య సుప్రీంకోర్టుకు అప్పీలుచేసుకోవడానికి ప్రత్యేకానుమతికోరాడు హైదరాబాదు హైకోర్టు ఈ శిక్షను న్యాయపరవడమేకాక సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవడానికి అనుమతి కూడా నిరాకరించింది

ముగ్గురు కమ్యూనిస్టులపై కేసు కొట్టివేత

హైదరాబాదు, నవంబరు 29 కార్మికులు, ఆసామిల అపహరణచేసినట్లు నేర మారోపింపబడిన కోగయ్య, భద్రయ్య, అదినారాయణ అనేముగ్గురు కమ్యూనిస్టులపై లేబడిన అభియోగాలను కొట్టివేస్తూ వరంగల్లుజిల్లా మేజస్ట్రేటు గతిపోయినవారం విడుదలచేశారు

1948 లో వరంగల్లు జిల్లాలోని చింతకానికి చెందిన ముగ్గురు పశేర్లను పై ముగ్గురు కమ్యూనిస్టులూ అపహరించుకొనిపోయి, దరిమిలాను వారిని చంపివేసినట్లు వీరిపై అభియోగం లేబడింది

హెబియస్ కార్పస్ అర్జీ కొట్టివేత

సికిందరాబాదు, నవంబరు 29 పోలీసు చర్యకు పిమ్మట తివిదబ్బడుండిన ఆయుధాలూ, సుందరుసుందుపాము గ్రీ అంతా కమ్యూనిస్టులకు దళులుపరచిన, కాటుదరిని రజాకార్ జీలానీ (కమ్యూనిస్టు డిటెన్యూ) పెట్టుకున్న హెబియస్ కార్పస్ దరఖాస్తును హైదరాబాదు హైకోర్టు దివాణ్ కొట్టివేశారు

క్రీడారంగం

మొయిన్ ఉద్దౌలా క్రికెటు టూర్నమెంటు

హైదరాబాద్, నవంబ

మీకు ఏం కావలసిందీ అడగండి
బహుమానం రు 1000/

మీకు ఎన్ని కళాశాల నర్సినావరవాలేదు పోయిన స్తులకు మన వ్యాలకు వస్తువులకు దరీక్ష దానా పేను యితర విషయాలో గెలవుకు దరదృష్టాన్ని అన్నవ గా మా సంస్థకోటానికి మీదు రవిన్నటు తెలుసుకోటానికి ఒక ఇండియా పావు గరం (Mesmerism Drug) కావలసినదే అరరు యివ్వ డి రీదు ఒక్క (Rs-12 0 మూడు రు 3-4 0 పనిచేస్తుందనడమే అపుచేయుటానికి రు 1000-0 0 బహుమతి యివ్వబడును

Mahamuni Jotish Ashram
Patl ghar AMRITSAR.

అచ్చమైన "ఇంద్ర

గడి యారమును వస్తు రి పై పరిగా మావుమ కాం కాంతమును మన 10 వం గ్యార టి గోడ గడియారము అమ్ముప్రపెన్ డీలర్ల దరివద దొరకును

జలాల్ అండ్ సన్సు
46, రత్తన్ బజారు మద్రాసు-3
బ్రాంచి: అబిడ్‌రోడ్డు హైదరాబాద్(ద)

అప్పులు
అతి సులభమైన షరతులమీద
అప్పులు యేర్పాటు చేయబడును మీకు కావలసినది తెలియవలెనా కాబట్టి యింగ్లీషులో వ్రాయండి Noble Bros
Post Box No. 23, Baroda

మద్రాసు రేసులు
1951-52
డిశంబరు తొలిరోజు
అదివారము 2 డిశంబరు 1951
'మద్రాస్' కప్పు

మలేరియా
మానవుని ప్రాణమును తీయు మహామారి సంవత్సర కనీసం 30 కోట్ల ప్రజల మలేరియాతో బాధపడుతారు ఎరిలో కనీసం 30 లక్షలు మరణిస్తారు
క్వినా!
వేసుకుంటే
గత 130 ఎండ్లుగా మలేరియా నివారణకు క్వినా ముఖ్యాధారంగా ఉ రోజుకు 1 నుంచి 1 3 గ్రాములు (15 నుంచి 20 క్రైస్తవులు) క్వినా నుంచి 7 రోజులవరకు వేసుకొన్నట్లయితే మలేరియా ఒక్క జాడిదిని నయం చేస్తుంది
తిరిగి తిరిగి వచ్చే మలేరియాను పూర్తిగా నయం చేసేందుకు క్వినిక్స్ 14 రోజుల వేసుకొని ఉత్తమంగా పని చేస్తుంది ఇది క్వినైన్ సల్ఫేట్ సెంటా కీన్ పాప్సులు మిశ్రమము
E2.

ధాతువర్ధని
ఇక్కట్లన్నిటినుండి ఎలా తప్పించుట కాట్లు నొప్పులు బలహీనత గుండెదడ మేహ వ్యాధులు, విక్షిప్తక అతిమూత్రం మొదలుగా గల రోగములు నివారించి తత్ఫలితముగా దృఢవరచి అధిక సంతోషకరమైనట్టి ఇండియన్ మెడిసిన్ రు 4-12 పి పి రు 0 14 0
వైద్య దూరసంబంధ సుప్రసిద్ధ వైద్యులు
ఇండియన్ మెడిసిన్ హౌస్
బ్రాంచింగ్ హౌస్ పేట విజయవాడ 2
(ఆంధ్ర దేశము వద)

బవాసు
ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచి పోయినా "దుంపకి రేచని ఏ ఉపయోగిస్తే 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిర్భూమి అవుతుంది. ఆమోదంగా పని చేస్తుంది కాబట్టి ఇస్తాము గారంటీ ఇస్తాము
"రంపత్ సబ్ మీ ఇష్టామసారం పంతావ నిగ్రహం ఆమోదంగా పని చేస్తుంది నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు 6 0-0 తాత్కాలిక గుణమిచ్చేది రు 3 0 0
వి పి ఖర్చు 14 అణాలు ప్రత్యేకం
శక్తి "మదన విలాస్ వటాయనా" నిర్వీర్యత నరాల దౌర్బల్యం శక్తి హీనత మందగొట్టుతనం మొదలగు వాటికి అత్యద్భుతంగా పారదోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తేదాలు దాంపత్య భాగ్యాన్ని అనుభవించండి వెల రు 3 0 0
KAVIRAJ C KABYATIRTHA
70 cornwalis st eet Calcutta 6.

కుష్ఠు * బొల్లి
వస్త్రరా మచ్చలు మచ్చలు పెగ, సవాయి వ్యాధులకు ఆధునికంగా చికిత్స క్యాటలాగు ఉచితం రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భారతి ఫార్మసీ" గోపాలపురం, తూ గో జిల్లా

సోషలిస్టు పార్టీ ఆశయాలు

రాజమండ్రి సభలో డా॥ లోహియా వివరణ

రాజమండ్రి నవంబరు 27 దేశంలో చిన్న చిన్న పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ సమస్యను నిర్మూలించుట, వ్యక్తుల ఆదాయమునకు కనిష్ఠగరిష్ట ప్రమాణాలు నిర్ణయించుట పరిపాలనను వికేంద్రీకరణమొనర్చుటసాగుబడి ఆయ్యే భూములను పునర్విభజించుట కర్షక సైన్యమును నిర్మించుట సోషలిస్టు పార్టీ ముఖ్యాశయములని అఖిల భారత సోషలిస్టు పార్టీ నాయకుడు డా॥ రామమనోహర లోహియా నిన్న సాయంకాలం డాంగేనగర్ మైదానంలో, జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు ఈ సభకు స్థానిక సోషలిస్టుపార్టీ నాయకుడు సయ్యద్ లాల్ గారు అధ్యక్షత వహించారు

డా॥ లోహియా తమ ఉపన్యాసంలో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగవిధానాన్ని శ్లాఘించారు బిటిష్ కాంగ్రెసు పరిపాలనను గురించి చెబుతు లోహియా యిలా విమర్శించారు

"కాంగ్రెసువారు చాలా గొప్పపనులను చేస్తామని ఎన్నికల ప్రణాళికలో చెప్పి, అందులో అవంతియినా అమలు జరపక పోయిన ఫలితంగా, రాజకీయ నాయకులు పేదికలమీద నుంచి ఉద్ఘాటించే మాటలన్నీ బూటకములని ప్రజానీకము అనుకునే దుస్థితి వచ్చింది ఎవరెన్ని కబుర్లు చెప్పినా ఆచరణలో యివన్నీ వెనుకకు పడతాయనే నిస్పృహ ప్రజల నావహించింది నిర్ణీత విధానములను అనతికాలంలో ఆచరణలోకి తీసుకొని రావడంలోనే ఏ రాజకీయ పార్టి భవితవ్యమైనా ఆధారపడి ఉంటుంది" ఈ సందర్భంలో డా॥ లోహియా, సోషలిస్టు పార్టీ చేయదలచుకొన్న పనులను వివరిస్తు ప్రస్తుత ప్రభుత్వ లోపాలను పేర్కొన్నారు

"పారిశ్రామిక వ్యవస్థ కొందరు వ్యక్తుల చేతుల్లో ఉండాలనీ లేక సమాజకరమైఉండాలనీఅన్నది ముఖ్య సమస్య ప్రస్తుతం మనదేశంలో పెట్టుబడిదారీవర్గంవారి చేతుల్లో ఉన్న పరిశ్రమలు పక్రమంగా పరిణామ పద్ధతిలో లేవు ఏ పరిశ్రమలవల్ల ఎక్కువ లాభం వస్తే (నవనీత వగైరా) హెచ్చు పెట్టుబడులతో ఆ పరిశ్రమలకే పెట్టుబడిదారులు యేర్పాటు చేస్తున్నారు ఇవి దేశ ఆర్థిక వ్యవస్థకు సామాజిక అభివృద్ధికి ఉపయోగపడవని తెలిసినూడా ప్రభుత్వం వాటికి చేయూతయిస్తున్నది ఇనుము ఉక్కులాంటి పరిశ్రమలను జాతీయం చేయడం దేశ సౌభాగ్యానికి అవసరము కోట్లకొలది రూపాయల పెట్టుబడితో విదేశాలనుండి పెదయంత్రాలు తెప్పించి పరిశ్రమలు నెలకొల్పేకన్న చిన్న యంత్రాలతో చిన్న పరిశ్రమలు నెలకొల్పినట్లయితే చాలా మంది నిరుద్యోగ సమస్య తీరిపోతుంది సోషలిస్టుపార్టీ ఆశయమిదే"

ఆదాయానికి కనిష్ఠ గరిష్ఠ ప్రమాణాలను గురించి యిలా అన్నారు దినంలో యే వ్యక్తికి 1000/- లకు మించకుండా 100/- లకు తక్కువ గాకుండా ఆదాయం ఉండేట్లు చూడాలి పైజామాగార్కి రోజుకు 25 వేలు, సింధీయూకు 17 వేలు, బిర్లాకు 50 వేలు ఆదాయమున్న సామాన్యునికి 8/- లు ఆదాయమును ఉండడం తగదు ఈ వ్యత్యాసాన్ని అరికట్టాలి

"గ్రామజిల్లా రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు విడివిడిగా పరిపాలన పాగిస్తే అవినీతి నిర్మూలనకు న్యాయపరిపాలనకు పాటకాశం ఉన్నది సహకార సంఘసంస్థల అభివృద్ధివల్లా, స్వతంత్ర ప్రతిపత్తిగల పారిశ్రామిక సంస్థల నిర్మాణంద్వారా, దేశ సౌభాగ్యాన్ని ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి చాలా అవకాశమున్నది కాబట్టి ప్రభుత్వ యంత్రాన్ని వికేంద్రీకరణమొనర్చాలి

కాంగ్రెసువారి పందవర్ష ప్రణాళికలో 90 పాళ్లు వ్యక్తులకు, 10 పాళ్లు జాతీయమునకు పరిశ్రమలను నిర్మాణం చేయడం అన్యాయం పొగ్గు ఇన్సూరెన్సు బ్యాంకులు వగైరా సంస్థలను తక్షణం జాతీయం చేయాలి వ్యవసాయ రంగంలో తమ పార్టీ నిర్మాణ కార్యక్రమం గురించి ఇలా చెప్పారు పాడుబడి భూములను పునర్విభజించడం, కౌలు పలు త్రవ్వుటకు చెరువులు మరమ్మతు చేయుటకు ఉచితముగా రోజుకు ఒక గంట అయినా పనిచేసే స్వచ్ఛంద సేవకదళాలను నిర్మించడము, నీటి పారుదలను విద్యుచ్ఛక్తి అభివృద్ధి చేయడము బంజరు భూములను పాడుబడికి తెచ్చేందుకు కర్షక సైన్యాన్ని నిర్మించడము

విదేశాంగ విధానంలో నెహ్రూ ప్రభుత్వానికి సహకారమే గాని అమెరికాకు గాని బానిసగాకుండా ఉన్నందుకు అభినందిస్తూ, "తన నిర్ణీత విధానాన్ని నుండు పెట్టి అందుకు అంగీకరించేలగ మును కూడగట్టుకొని మూడవవర్గమును ఏర్పరుచ లేకపోయింది"ని విమర్శించారు తమపార్టీ అధికారంలోకివస్తే ఆసియా రాజ్యాలను సమీకరించి క్రమంగా చిన్న చిన్న పాశ్చాత్య రాజ్యాలనుగూడా రాబట్టుకొని ఒక బలీయమైన ధర్మబద్ధమైన మూడవ కూటమిని నిర్మిస్తుందని అన్నారు

మిగతా పార్టీల విషయం ప్రస్తావిస్తూ ప్రజాపార్టీకినిర్ణీతకార్యక్రమమూ, విధానమూ లేదని కమ్యూనిస్టు పార్టీకి నిర్ణీత విధానమూ ఉన్నా దౌర్జన్యము హింసా కాండ కుట్రలతో పేదలకి అనులుజయసుతుందని చెప్పారు భారతిపోషలిస్టు పార్టీ చిన్నదైనా ఆర్థికుద్ధి గలదని ప్రజలను పక్రమంగానడిపగలదని, కనుక తమ

ఎన్నికలు ఆంధ్రమహాసభ వైఖరి

హరిసర్వోత్తమరావుగారి ప్రకటన

గుంటూరు నవంబరు 28 ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయంలో విపరీతమయిన ఆశాభిధంకంకలు గుటచేత ఆంధ్రమహాసభ ఎన్నికలలో పాల్గొనవలసి వచ్చిందనీ మిగతా రాజకీయాభిప్రాయాలు తేలా ఉన్న ఎన్నికలలో ఆంధ్రమహాసభ అభ్యర్థులను మనస్ఫూర్తిగా బలపరచవలెనని ఓటర్లకు, ఆంధ్రమహాసభ అధ్యక్షుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు

రాజకీయాధికారాన్ని ఆశించే పార్టీలన్నీ అనైక్యంగా ఉండడం మూలాన, ఆంధ్రమహాసభ ఎన్నికలలో అత్యద్భుతమైన ఫలితాలు సాధింపలేకపోవచ్చు అయినా ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టడమే, రాష్ట్ర నిర్మాణం పై ప్రభుత్వ వైఖరి పట్ల పెద్ద అధిక్షేపణ అని ఆంధ్రమహాసభ అభిప్రాయపడుతున్నది ఆచరణ యోగ్యమైన తన విధానాలద్వారా అచిర కాలంలో ఆంధ్రరాష్ట్రాన్నే గాక, ప్రాంతీయ భాషలో ప్రతిపక్షయోజనుడు, తన పరిపాలనా వ్యవహారాన్ని తానే నిర్వహించుకోగల ప్రధానమైన హక్కునుకూడా సాధించగలదని ఆంధ్రమహాసభ విశ్వసిస్తున్నదని వారి సర్వోత్తమరావుగారు తమ విజ్ఞప్తిలో తెలిపారు

పొట్లదుర్తిలో ఖూనీ

కడప, నవంబరు 28 కమలాపురం తాలూకా పొట్లదుర్తి గ్రామంలో సోమవారంనాడు డి చిన్నపిరయ్యను ఎవరో కత్తితో పొడిచి చంపినట్లు మరొకరిని విపరీతంగా కొట్టినట్లు పోలీసుల మొదటి రిపోర్టుమబట్టి తెలుస్తున్నది దర్యాప్తులు సాగుతున్నాయి (స్వ వి)

దొంగసారా వుంచుకొన్నందుకు శిక్ష

కడప, నవంబరు 28 దొంగసారా దగ్గిర వుంచుకొన్న నేరానికి బాకిల వెంకట కొండయ్య అనువతనికి సబ్ మేజస్ట్రేటు జి గోపాల కృష్ణయ్యగారు 1½ నెలల కఠినశిక్ష విధించారు (స్వ వి)

పార్టీ అధ్యక్షురియైన అన్నపూర్ణయ్యగారికే గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు స్వ వి

కాకినాడసభలో ప్రసంగం

భారత సోషలిస్టుపార్టీ నాయకుడు డా॥ రామమనోహరలోహియా ఈ 26 ఉదయం కాకినాడ పురమందిరంలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ, దేశం గుడ్డిలా ఉన్నదని యిందుకు కాంగ్రెసు కారణమని, కాబట్టి అయిదేండ్ల పాటు కాంగ్రెసుకు విశ్రాంతియివ్వాలని చెప్పారు సోషలిస్టుపార్టీ అధికారంలోకి వస్తే పేదలకు భూమిని పంచి పెడుతుందని హామీయిచ్చారు

"భారతదేశం ఉన్నత స్థానానికి రాగాలంటే, ఎక్కడికక్కడ ప్రజలు స్వయంశక్తిపై ఆధారపడినట్లుగా పరిస్థితి కల్పించాలి కాబట్టి, వివిధపార్టీల విధానాలను ప్రణాళికలను, ప్రతివారు ధారాళంగా చర్చించి ఒక నిర్ణయానికి రావలసిఉన్నది ప్రధాని నెహ్రూ సోషలిస్టుపార్టీ యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నదని చేసిన ఆరోపణ అసత్యమని ఆ ఆరోపణను వారు ఉపసంహరించుకోవాలని లోహియా చెప్పారు

మిగతా పార్టీలను విమర్శిస్తూ యిలా అన్నారు

దౌర్జన్యము, పాయధ తీయుట బాటు లక్ష్యంగా పెట్టుకొన్న కమ్యూనిస్టుపార్టీ దేశానికి ద్రోహం చేస్తున్నది సంఘ విద్రోహశక్తులతో చేయి కలిపి పనిచేస్తుంది ఇండోనీషియా బర్మాలలో యీసంగతి బుజువైంది కమ్యూనిజము దేశానికి ద్రోహంచేసే విచిత్ర సిద్ధాంతం" ప్రజాపార్టీ స్థాపించిన మొదట్లో కే చిలిక లేర్పడ్డాయి పార్టీలో ప్రజలకు విశ్వాసం పోవడానికిదొక నిదర్శనం చిన్నదైన సోషలిస్టుపార్టీ నూతన జీవితంతో నిలనిల్లుతోంది కాబట్టి సోషలిస్టుపార్టీ బలపరచండి అనేకమంది చేసిన ప్రశ్నలకు లోహియా సమాధానాలు చెప్పారు వాటి సారాంశము

"పశ్చిమ ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సోషలిస్టుపార్టీ పూనుకొంటుంది మెట్రిక్యులేషను పరకూ ఉచితంగా విద్య నేర్పిస్తుంది విశ్వవిద్యాలయాలలో నూటికి 60 స్కాలర్ షిప్పులు కులమతాలతో నిమిత్తం లేకుండా బీదరికాన్ని బట్టి యిస్తుంది హిందూకోడ్ బిల్లుకు బదులు "ఇండియన్ కోడ్" బిల్లు ప్రవేశపెడుతుంది

మద్దూరి అన్నపూర్ణయ్యగారి బందబాలతో సభ ముగిసింది

విజయనగరం

భారత సోషలిస్టు నాయకుడు డా॥ రామ మనోహర లోహియా యీ 27 వ విజయనగరంలో ప్రసంగిస్తూ నేటి వికృతరాజ్యమునకి బదులు ప్రపంచ శాసనసభను స్థాపించడానికి అంతా కృషిచేయాలి ఈ శాసనసభకు వయోజన ఓటింగు పద్ధతిపై అన్ని దేశాలు తమ తమ ప్రతినిధులను పంపుతాయి ఇలాంటి శాసనసభ మాత్రమే ప్రపంచానికి సుస్థిరశాంతిని సమకూర్చగలదు సోషలిస్టుపార్టీ అధికారంలోకి వస్తే యీ శాసనసభ స్థాపనకు పునాదులు వేయుటకు కృషిచేస్తుంది" అని చెప్పడించారు

కాంగ్రెసుకుగల స్థోమతును గుర్తించండి

కళా వెంకట్రావుగారి ప్రచారం

అమలాపురం, నవంబరు 26 "పరిపాలనాభారాన్ని వహించి నిర్వహించడంలో కాంగ్రెసుకుగల స్థోమతును గుర్తించి కాంగ్రెసుకే ఓటు చేయండి అంటూ కళా వెంకటరావుగారు మొన్న ఉదయం అమలాపురం తాలూకా గూడాలలో జరిగిన బహిరంగ సభలో ఉద్ఘాటించారు పొలిశెట్టి వెంకటస్వామి నాయుడుగారు సభకు అగ్యతుతి వహించారు వెంకటరావుగారు తమ ప్రసంగంలో కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను పంచవర్ష ప్రణాళికను విపులీకరించి భావిభారత సౌభాగ్యాన్ని కాంక్షిస్తున్న ప్రతి వోటరు కాంగ్రెసుకే బలపర్చవలసినదని వక్కాణించారు అనంతరం ముమ్మిడివరప్పాడులో వెంకట్రామయ్యగారు యిచ్చిన తేనీటివిందు గోపాల్గొని దేవగుప్తంలో జరిగిన పీర్కా హరిజన మహాసభకు హాజరయ్యారు ఆ సభలో ప్రసంగిస్తూ హరిజనాభ్యుదయానికి కాంగ్రెసు గావించిన మహత్తర కృషిని వివరించి రాబోవు ఎన్నికల్లో హరిజనులంతా కాంగ్రెసుకే బలపర్చవలసిందిగా కోరారు పిమ్మట సామంతికుర్రు, రావులపాలెం గ్రామాలలో కార్యక్రమాన్ని ముగించుకొని అల్లవరం వచ్చారు ఇచ్చట శెట్టిబలిజ సంఘీయుల ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది వెనుకబడినజాతుల అభ్యున్నతికి కాంగ్రెస్ గావించిన కృషిని, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఈ సంఘీయుల అభ్యుదయానికి యివ్వబడ్డ హామీని పురస్కరించుకొని శెట్టిబలిజ పోటరులెల్లరూ కాంగ్రెస్‌కే వోటు చేయవలసిందిగా రావుగారు విన్నవించారు అనంతరం కొమరిగిరిపట్నం మీదుగా వాడలరేవు వచ్చారు

— వెంకటరావుగారు నిన్న ఉదయం, అమలాపురంపట్టణంలో మిత్రులందర్తో కలసికొని ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులందరికీ విజయం చేకూర్చవలసిందిగా విజ్ఞాపనచేశారు పాయంకాలం బండారులంక, అంబాజీపేట ఇరుసుమండి, ముక్కామల, నేదునూరు గ్రామాలలో పర్యటించి పెక్కుసభలలో ప్రసంగించారు

పార్లమెంటుకు కాంగ్రెస్ పెద్దయ్యలుఅభ్యర్థి పి గోపాలకృష్ణగారితోకలసి వెంకట్రావుగారు నేడు, నిలస్, అయినవిల్లి ముక్తేశ్వరం, తొత్తర మూడి కాపవల్లిలంక మూలపొలం, ఏ దేవరగ్రామాలలో పర్యటించారు కాంగ్రెసుకు వోటుచేయడంద్వారా దేశాన్ని పటిష్ఠం చేయమని వెంకట్రావుగారు ఓటర్లకు విజ్ఞప్తిచేశారు గోపాలకృష్ణగారు మాట్లాడుతూ కాంగ్రెసును బలపర్చడంద్వారా స్వతంత్ర భారతిలోతమ అస్తిత్వాన్ని బలపర్చుకోవలసిందిగా హరిజనులను హెచ్చరించారు

కళా వెంకటరావుగారు యీ 27 ఉదయం కె జగన్నాథపురంవచ్చారు శెట్టిబలిజనాయకులు మీరాసాహేబు వెదుళ్ళపల్లి సత్యనారాయణ మూర్తిగార్లు స్వాగతమిచ్చారు గ్రామచేతి కాంగ్రెస్ అభ్యర్థిన బహిరంగసభ జరిగింది వెంకట్రావుగారు సామరస్యమైన ప్రజాసంస్థ-కాంగ్రెసుకే వోటు చేయవలసిందిగా విన్నవించారు మీరాసాహేబుగారితో కలసి మూగాం వెళ్ళారు పంచాయతీ బోర్డు అధ్యక్షులు, తిదిరర ప్రముఖులు వెంకట్రావుగారికి స్వాగతమిచ్చారు ఇచ్చట పి రాయపరాజు, పేటుకూరి సూరపరాజుగార్లు చెరొక నూట పదహార్లు విరాళాలు యిచ్చారు దువ్వూరి వెంకటకృష్ణారావు గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది సభలో ప్రసంగించిన సిమ్మట చిప్పలపాలెం కార్యక్రమం చూచుకొని వెంకట్రావుగారు కాపచింతలపూడి వెళ్ళారు యేడిద శ్రీరాములుగారు రామాయణం చిరంజీవిదాసుగార్లు స్వాగతమిచ్చి సభాస్థలానికి తోడ్కొనివెళ్ళారు పండిత్ నెహ్రూ నాయకత్వాన భావిభారత సౌభాగ్యం పాదింప కంకణం కట్టుకొన్న కాంగ్రెసుకే వోటు యీయవలసిందిగా వెంకట్రావుగారు ఉద్ఘాటించారు అనంతరం కాపు, బొడుకుర్రు గ్రామాలు పర్యటించి కొండుకుదురుకు వచ్చారు క్రాపా బయ్యపరపు వెంకటస్వామి ఏడిద సత్యనారాయణగార్లు పిరికి స్వాగతమిచ్చారు

కొండుకుదురులో కోలా చంద్రన్నగారి అధ్యక్షతన గ్రామస్తులు మేళతాళములతో వెంకట్రావుగారికి స్వాగతమిచ్చారు ఇచ్చట జరిగిన బహిరంగసభలో ప్రసంగించిన పిమ్మట మంత్రిగారు పశ్చిమపాలెంవెళ్ళి పెద్దమాట్లుగారి ఆతిథ్యం స్వీకరించారు పాయంకాలం కాశీలంక, వడ్డిగూడెం మెల్లి గ్రామాలలో కార్యక్రమం పూర్తిచేసుకొని రాత్రి 12 గంటకు మంత్రిగారు అమలాపురం చేరుకొన్నారు (స్వ వి)

ఎన్నికల ప్రచారము

నందిగామ తాలూకా

నందిగామ, నవంబరు 26 నందిగామ తాలూకా కాంగ్రెసు సంఘ యాజమాన్యమున ఈ 22నుంచి 24వరకు కందకర్ల నియోజకవర్గంలో శ్రీయుతులు కోకాని వెంకటరత్నం, కిపాలబుచ్చిరామశేషయ్య శ్రీమ దమ్మాల పాటి వెంకటప్పయ్య పి జగన్నాథరావు మామిడి శేషయ్యగార్లు మరి 20 మంది వాలంటీర్లు కలిసి కాంగ్రెసు ప్రచారము చేశారు పెనుగంచిప్రోలు

హైకోర్టుల న్యాయమూర్తుల గరిష్ఠసంఖ్య

మద్రాసుకు పదహారుగురు

ఢిల్లీ నవంబరు 28 ఆయా హైకోర్టులలోని న్యాయమూర్తుల గరిష్ఠ సంఖ్యాప్రమాణమును నిర్ణయిస్తూ "1951 నంబరు హైకోర్టు న్యాయమూర్తుల గురించిన ఉత్తరువు అనే పేరుతో భారత ప్రధాన్యాయాధీశుడు యీ క్రిందిరీతిగా ఒక ఉత్తరవును జారీ చేసెను ప్రధాన న్యాయమూర్తి సహా మద్రాసు హైకోర్టుకు 16 గురు న్యాయమూర్తులు కలకత్తా హైకోర్టుకు 20 న్యాయమూర్తులు అలహాబాదు హైకోర్టుకు 20 న్యాయమూర్తులు బొంబాయి హైకోర్టుకు 14 న్యాయమూర్తులు పాట్నా హైకోర్టుకు 14 న్యాయమూర్తులు హైదరాబాదు హైకోర్టుకు 11 న్యాయమూర్తులు నాగపూరు హైకోర్టుకు 10 న్యాయమూర్తులు రాజాస్థాను హైకోర్టుకు 10 న్యాయమూర్తులు, పంజాబు హైకోర్టుకు 9 న్యాయమూర్తులు మధ్యభారతి హైకోర్టుకు 8 న్యాయమూర్తులు తిరువాన్కూరు హైకోర్టుకు 8 న్యాయమూర్తులు ఒరిస్సా హైకోర్టుకు 7 న్యాయమూర్తులు మైసూరు హైకోర్టుకు 6 న్యాయమూర్తులు అస్సాం హైకోర్టుకు 5 న్యాయమూర్తులు పాటియాలా తూర్పుపంజాబు సంస్థానాల యూనియను హైకోర్టుకు 5 న్యాయమూర్తులు సౌరాష్ట్ర హైకోర్టుకు 5 న్యాయమూర్తులు

మద్రాసు హైకోర్టుకు ప్రస్తుతము 16 న్యాయమూర్తులు హైదరాబాదు హైకోర్టుకు ప్రస్తుతము 11 న్యాయమూర్తులు ఉన్నారు

చైనా రాయబారులకు విందు

న్యూఢిల్లీ, నవంబరు 28 చైనా సంస్కృతి రాయబారవర్గాన్ని గౌరవించే నిమిత్తం భారత ప్రభుత్వం నేటి రాత్రి విందుచేసింది రాయబార వర్గ నాయకుడు టింగ్ సీలిన్ మాట్లాడుతూ తమ రాకవల్ల ఉభయ దేశాలమధ్యనూ నూతన సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పి మైత్రిని దృఢతరం చేయాలన్న ఆశను వెల్లడించారు

రాజకుమారి అమృతకౌర్ విందుకు అగ్యతుతి వహించింది ఇండియా చైనాలు మిత్రులుగాతప్ప మరొక విధంగా ఉండలేవని అమైత్రిని కొనసాగించడానికి అంతా సంకల్పించుకోవాలనీ ఆమె అన్నారు

లింగాలవత్సవాయి కంభం పాడు కొకరవాయి మాచినేనిపాలెం, అణిగండ్లపాడు సుబ్బాయిగూడెం కొల్లిపర్ల, వెంకటాపురం, తోటచర్ల మూగల్లు, రాఘవాపురం కమ్మవారిపాలెం, పల్లగిరి కాటేసుమ్మ పందలూరు గంజేపల్లి కీపర మొదలగు గ్రామాలలో బహిరంగసభలు జరిపి కాంగ్రెసు సందేశమును ప్రజలకు వినిపించారు

నందిగామ తాలూకా కాంగ్రెసు సంఘువారు ఈ 18, 19 లలో కంచర్ల ఫీర్కాలోని జగ్గయ్యపేట, అల్లూరు పెద్దాపురం జయంతి వీరులపాడు దొడ్డదేవరపాడు చెన్నారావుపాలెం వగైరా గ్రామాలలో బహిరంగసభలు జరిపారు కాంగ్రెసు సెన్సలసిన అవశ్యకతను విపులీకరించారు జగ్గయ్య, పెద్దాపురం గ్రామాలలో ఎన్నికల కమిటీ ఆఫీసులు తెరిచారు

గుడివాడ

గాంధీ చౌకులో యీ 22వ మునుసూరి సుర్రాజుగారి అగ్యతుతిన జరిగిన బహిరంగ సభలో కలపాల సూర్యప్రకాశరావుగారు కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తరువాతి ఏడురోజ్ల వలసివచ్చిన సమస్యలను వివరించారు అన్ని భీషణ సమస్యలను సెదురోకొంటూ దేశాన్ని శాంతియుతంగా సంరక్షించిన కాంగ్రెసును యీనాడు అధికారంలోనుండి తొలగించ యితర పార్టీలవారు ఓటర్లలో కులమతి తారతమ్యాలను ప్రవక్తి తెస్తున్నందుకు నిరసన వెలిబుచ్చారు ఎ వెంకటేశ్వర రావు, నూతిల వీరరాఘవయ్య పి సీతామహాలక్ష్మమ్మ, మూడెడ్లు రామారావుగారు ఓటు నిలుపను గుర్తించమని ప్రజలను ప్రబోధించారు

కంకిపాడు కాంగ్రెసు సేవకుల సమావేశం

విజయవాడ నవంబరు 28 నిన్న మధ్యాహ్నం స్థానిక రహదారి బంగళాలో కంకిపాడు నియోజకవర్గ కాంగ్రెసు సేవకుల అభిమానుల సమావేశం కొల్లిపరి సూరయ్య ఎం ఎల్ ఎ గారి అగ్యతుతిన జరిగింది సభలో అక్కడేని భాస్కరరావు కలపాల సూర్యప్రకాశరావు, నియోజకవర్గ అభ్యర్థిని శ్రీమతి ఈడ్పుగంటి రత్నమాంబ గుడివాడ నియోజకవర్గ అభ్యర్థి దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారలు ప్రసంగించారు కాకాని వెంకటరత్నంగారు ఎన్నికల ప్రచారము కాంగ్రెసువాదులు గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలు మొదలగు వాటిని వివరించారు

నిడదవోలులో కాంగ్రెసు ఎన్నికల శిబిరం

నిడదవోలు, నవంబరు 28 ఈ ఫీర్కాలో ఎన్నికల ప్రచారం నిమిత్తము యిక్కడ కాంగ్రెసు ఎన్నికల శిబిరము ఒకటి స్థాపించబడింది ప్రతిరోజూ ఫీర్కాలోని అనేక గ్రామాలలో కాంగ్రెసు సేవకులు ప్రచారం చేసి వస్తున్నారు ప్రతిచోటా ప్రజలు కాంగ్రెసుయెడల భక్తివిశ్వాసాలు, కాంగ్రెసుకే తమవోటు వేస్తామని హామీయిస్తున్నారు (స్వ వి)

ఆంధ్రక్రైస్తవ కళాశాల 66 వ వార్షికోత్సవం

మిషనరీల కృషి డి యస్ రెడ్డిగారి ప్రశంస

గుంటూరు నవంబరు 25 ఆంధ్రక్రైస్తవ కళాశాల 66 వ వార్షికోత్సవం నిన్న సాయంకాలం కళాశాల భవనంలో మద్రాసు పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ డైరక్టరు డి యస్ రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది వార్షికోత్సవకమిటీ అధ్యక్షుడు కె యం బర్నీస్ గారు సభికులకు స్వాగతమిచ్చారు గుంటూరు బిషప్పు ఆంధ్ర ఇవాంజలికల్ లూథరన్ చర్చి అధ్యక్షుడు ఎ యస్ గోపాల్ మొదలగువారు హాజరైనారు రెవరెండు స్వారీగారు ప్రార్థనలుచేశారు విద్యార్థినులు జనగణమణ గేయం పాడారు

"క్రైస్తవ మిషనరీలు మనదేశంలో విద్యా వైద్యరక్షకి అమోఘమైన సేవ జేశారు వారు సేవవల్ల నే మనమంతా విద్యావంతులమై, రాజకీయ చైతన్యం కలిగి దేశదాస్యాన్ని నిర్మూలించాం కాబట్టి భారతదేశ స్వాతంత్ర్యోద్యమ కమిషనరీలుచేసిన విద్యాసేవచాలకరకు ఉపకరించిందని చెప్పవచ్చు"నని రెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో అన్నారు

అమెరికాలోని వివిధదేశీయ మిషనరీబోర్డు సంస్థాధ్యక్షుడు డా॥ యల్ యస్ యర్బుగారు ప్రసంగించారు విద్యలోను, ఆటల్లోను, కళలలోను పన్నెక్కిన విద్యార్థులకు సిస్టర్ ఎలిజబెత్ వార్నర్ బహుమానాలు పంచారు బర్నీస్‌గారి వందనాలతో ఉత్సవం ముగిసింది

ఆంధ్ర క్రైస్తవ కళాశాల పూర్వ విద్యార్థి దినోత్సవం 23 వ డా॥ సి హనుమంతరావుగారి అధ్యక్షతన జరిగింది కార్యదర్శి డి యస్ రెడ్డిగారు వార్షిక నివేదిక సమర్పించారు మాడభూషి వరసింహాచారి, జి యస్ హరి పి హనుమయ్య మొదలగు పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న రోజులనాటి ముచ్చట్లు చెప్పారు కాలేజి అధ్యక్షులు టి యస్ పాలస్‌గారు సమాధానంచెప్తూ చాలకాలం కాలేజి అధ్యక్షులుగా నున్న డా॥ స్టాన్లీగారి విగ్రహం కాలేజి ఆవరణలో ప్రతిష్ఠించాలనిసూచించారు

ఆంధ్ర క్రైస్తవ కళాశాల వార్షికోత్సవాలు యీ 24 తో ముగించారు 20 వ తూమిడిలూకి వెంకటేశ్వర్లుగారు ఆంధ్రుల చరిత్రనుగూర్చి ప్రసంగించారు కాళ్లబండి సుబ్బారావు అధ్యక్షతన వహించారు డా॥ వి కాంపుగారు "మతి ముక్తి విధి ముక్తి"ను గూర్చి ప్రసంగించారు డా॥ డిరిమర్ గారు అధ్యక్షతన వహించారు. ఆత్రేయరచించినయన్ జి ఓ నాటకప్రదర్శింపబడింది తిర్వాతి రోజుల్లో శ్రీయుతదామర్ల వెంకట్ర